నవతెలంగాణ
1
మెదక్
శనివారం | 18 జనవరి 2025 | www.navatelangana.com

యూబీ కంపెనీ అక్రమ లే ఆఫ్‌ను ఎత్తేయాలి







- కంపెనీ పునరుద్దరణకు చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వం, కంపెనీ నిర్లక్షం వల్ల కార్మికుల ఉపాధికి ఎసరు
- కలెక్టరేట్ ఎదుట యూబీ కార్మికుల ధర్నా
- లేబర్ అధికారికి వినతి పత్రం అందజేత
- ధర్నాలో మాట్లాడిన సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

యూబీ కంపెనీ ప్రకటించిన అక్రమ లేఆఫ్‌ను వెంటనే ఎత్తివేసి, ఉత్పత్తిని పునరుద్దరించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు డిమాండ్ చేశారు. యూబీ కంపెనీ యాజమాన్యం అక్రమంగా ఈ నెల 8న లేఆఫ్‌ను ప్రకటించడం వల్ల వందలాది మంది పర్మినెంట్ వేలాది మంది కాంట్రాక్టు కార్మికులకు ఉపాధిలేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి బకాయిలు రావాలన్న నెపంతో కంపెనీని మూసి వేయడం వల్ల వేలాది మంది కార్మికులు ఉపాధిని కోల్పోయి వీధిన పడ్డారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, యూబీ కంపెనీ యాజమాన్యం నిర్లక్షం వల్ల కార్మికుల ఉపాధికి ముప్పు వాటిల్లిందన్నారు. 14 నెల ‿గా ప్రభుత్వం నుంచి బకాయిలు విడుదల కాకపోవడం వల్ల కంపెనీని మూసి వేసిన యాజమాన్యం తమకు లాభాలు వచ్చిన సమయంలో కార్మికులకు ఏమైనా వాటా పంపిణీ చేసిందా అని ప్రశ్నించారు. కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలను పెంచాల్సిన ప్రభుత్వం పరోక్షంగా ఉన్న కంపెనీలను మూసి వేసేందుకు కారణమవుతోం దన్నారు. ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్న పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులతో పాటు వేలాది మంది ప్యాకింగ్, డ్రైవర్స్, లోడింగ్, ట్రాన్స్‌పోర్ట్ ఇతర పనుల ద్వారా ఉపాధిని పొందుతున్న పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం, కంపెనీ యాజమాన్యం వెంటనే కంపెనీలో ఉత్పత్తిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏలాంటి బలమైన కారణాల్లేకుండానే లేఆఫ్ ప్రకటించడం పారిశ్రామిక వివాదాల చట్టానికి పూర్తిగా వ్యతిరేకమన్నారు. ప్రభుత్వం నుంచి ఏలాంటి అనుమతి లేకపోయినా యూబీ యాజమాన్యం ఏ పద్ధతిలో లే ఆఫ్ ప్రకటించిందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎక్సైజ్ , కార్మిక శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని యూబీ కంపెనీ లే ఆఫ్‌ను రద్దు చేసి వెంటనే ఉత్పత్తిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వేలాది మంది కార్మికులను రోడ్డున పడేసే కంపెనీ వైఖరి సరైంది కాద˝న్నారు. కాంట్రాక్టు కార్మికులకు పూర్తిగా పని బంద్ కావడం వల్ల ఉపాధిని కోల్పోయి వారి కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. యూబీ యాజమాన్యం ప్రభుత్వం నుంచి బకాయిలు రావడంలేదన్న కారణాన్ని బూచిగా చూపి కంపెనీని మూసి వేయడం అప్రజాస్వామికమన్నారు. కార్మిక చట్టాలను ఉల్లంఘించిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని కలెక్టర్, లేబర్ అధికారుల్ని కోరారు. కంపెనీని నడపకపోతే కార్మికుల్ని సమీకరిం చి రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్ల తో కూడిన వినతి పత్రాని జిల్లా లేబర్ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.మల్లేశం, జి.సాయిలు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, ఉపాధ్యక్షులు బాగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూమిలేని ఉపాధి కూలీలకు రూ.12 వేలు ఇస్తున్నాం..

- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-సిద్ధిపేట

భూమిలేని ఉపాధి కూలీలకు రూ.12 వేలు ఇస్తున్నామని, రైతులు కందులను మద్దతు ధరకు అమ్ముకోవాలని, గతంలో వడ్లు , పత్తి, సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహించామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం నాఫెడ్ / టీజీ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో సిద్దిపేట వ్యవసాయ మార్కెట్‌లో కందుల కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు చేసిన 48 గంటల్లో పేమెంట్ చేశామని, సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. సిద్దిపేట మార్కెట్‌లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభ చేసుకున్నామని, కందులను మద్దతు ధర రూ.7550లతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జనవరి 26 నుంచి వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసాను రూ.12 వేలకు పెంచి ఇస్తున్నామన్నారు. రైతు భరోసా కింద గతంలో ఉన్న దానిని రూ.12 వేలకు పెంచామని, రూ 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని, రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. త్వరలోనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇక్కడ పర్యటించి అయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతుందని, ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా జరుగుతుందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తున్నామని, గత 10 ఏండ్లుగా రేషన్ కార్డులు లేవని, కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామన్నారు. పేర్ల మార్పిడి చేసుకోవాలనుకునే వారు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవో సదానందం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ లింగమూర్తి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, మార్కెట్ కమిటీ సెక్రటరీ వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు దరిపల్లి చంద్రం, సూర్య వర్మ, లక్ష్మి, అత్తు ఇమామ్, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, మార్కా సతీష్, అధికారులు, పాల్గొన్నారు.

ప్రజలను ఘోరంగా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు
- సిద్దిపేట నియోజకవర్గ పార్టీ శ్రేణులతో కాన్ఫరెన్స్ నిర్వహించిన హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్ది పేట

కాంగ్రెస్ ప్రభుత్వం 4 విషయాల్లో ప్రజలను గోరంగా మోసం చేస్తుందని, గ్రామ సభల్లో ప్రభుత్వాన్ని ఎండగట్టాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పార్టీ శ్రేణులకు సూచించారు. సిద్దిపేట నియోజకవర్గం పార్టీ శ్రేణులతో హరీశ్ రావు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన 13 నెలలో ప్రజలను మోసం చేస్తుందని, ఇప్పటికే 6 గ్యారంటీలు ఆటకెక్కించందని, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డ్స్, ఇండ్ల విషయం లో గోరం గా మోసం చేస్తుందని మండిపడ్డారు. గ్రామాల్లో వీటి పై గ్రామ సభలు నిర్వహిస్తున్నారని, ఈ గ్రామ సభల్లో పార్టీ శ్రేణులు పాల్గొని నిజమైన, అర్హులైన పేదలకు, రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై నిలదీయాలన్నారు. ఆత్మీయ భరోసా పేరు మీద రైతు లను ప్రభుత్వం మోసం చేస్తుందని, ఆత్మీయ భరోసా పథకాన్ని కోతలు విధించకుండా అమలుచేయాలని అడగాలాన్నారు.గుంట భూమి ఉన్న రైతులను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించం అని ప్రభుత్వం చెప్పడం దురదృష్టకరమని అన్నారు. ఎకరం లోపు భూమి ఉన్న రైతు కు కుడా ఈ పథకం వర్తించాలని గ్రామ సభలో అడగాలని, ఒక్క సెంటు భూమి ఉన్నా కూలి కాదు అని చెబుతున్నదని, ఉపాధి హామీ పథకంలో ఈ సంవత్సరం 20 రోజులు పని దినాలు ఉంటేనే కూలిగా గుర్తింపు అనే నిబంధన కూడా సరైనది కాదన్నారు. కాబట్టి ఈ పథకంలో ఈజీఎస్ నిబంధన విధించకుండా అమలు చేయాలని గ్రామ సచివాలయం వద్ద, గ్రామ సభల్లో గట్టిగ నిలదీయాలన్నారు. రైతు భరోసా 10వేలును రూ.15 వేలు చేస్తామని ఎన్నికల్లో ప్రగల్బాలు కల్పి, కోతలు, ఎరవేతలతో 12 వేలు ఇస్తున్నారని, ఎగొట్టిన వానాకాలం 6 వేలు సంగతి ఏందీ అని, వానాకాలం పైసలు ఇవ్వాలని గ్రామ సభలో తీర్మానం చేపించాలని సూచించారు. ,ఇందిరమ్మ ఇల్ల విషయం లో ఇంటి స్థలం ఉండి, కిరాయి ఉన్నవారికి, గుడిసెల్లో ఉండే వారికి, కవర్లు కప్పి ఉన్న ఇళ్లకు, అనాథలకు, ఒంటరి మహిళలకు, వికలాంగుల కు ఇడ్రా లక స్థలం ఉంటే ఇది వర్తిస్తుందనీ, ఇలాంటి వారిని గుర్తించి అర్హులైన వారికి అందేలా చూడాలన్నారు. రేషన్ కార్డు విషయంలో ఇప్పటికి గ్రామాల్లో, పట్టణంలో కుల గణన సంబంధం పెట్టి కొంతమంది కె వచ్చాయని, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి సంగతి, కేసీఆర్ ప్రభుత్వంలో ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారి సంగతి ఏంటి అని గ్రామ సభల్లో నిలదీయండన్నారు. గ్రామ సభల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రజల వైపు నిలబడాలన్నారు.

అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

గిరిజన ఆశ్రమ పాఠశాలలు నారాయణఖేడ్ (బాలురు అండ్ బాలికలు)లో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్‌గా పని చేయడానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రకటనలో తెలిపారు. నారాయణఖేడ్ (బాలురు) ఆశ్రమ పాఠశాలలో (గణితం-1, తెలుగు-1, బయోసైన్స్-1) నారాయణఖేడ్ (బాలి కలు) ఆశ్రమ పాఠశాలలో (గణితం-1, ఇంగ్లీష్-1) సబ్జెక్టులు బోధించుటకు అకా డమిక్ ఇన్స్ట్రక్టర్‌గా పని చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్టు తెలిపారు. డిగ్రీతో పాటు బి.ఎడ్, టెట్ పేపర్-I,II ఉత్తీర్ణులైన అభ్యర్థు లు అర్హులని..అనుభవం కలిగిన స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగు తుందన్నారు. మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 27-01-2025లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

సర్వే పకడ్బందీగా ఉండాలి

నవతెలంగాణ-మునిపల్లి



రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఆహార భద్రత కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలు అర్హులైన వారికే చేకూర్చిందుకు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న సర్వేను ఎంపీడీవో అభినందన్‌రావు.. పంచాయతీ అధికారి సాయిబాబాతో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సర్వే పకడ్బందీగా ఉండాలని, అర్హులైన వారిని గుర్తించాలని, ఇలాంటి తప్పులు జరగకుండా చూడాలని, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి అండాలమ్మ ఉన్నారు.

ఆటాపాటలతో పాత పంటల జాతర

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని హూసేల్లి, గుంజేటి గ్రామాల్లో డీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం పాత పంటల బండ్ల జాతర ఆటాపాటలతో డప్పుచప్పుళ్ల మధ్య ఘనంగా కొనసాగింది. కాగా పాతకాలం నాటి చిరుధాన్యాలను పంటలు సాగు చేసుకోవా లని డీడీఎస్ కోఆర్డినేటర్లు మంజుల, వినయ్ కుమార్ జాతరలో వివరించారు. సజ్జలు, రాగులు, కొర్రలు వంటి పోషకాలు కలిగి ఉన్న చిరుధాన్యాల పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీడీఎస్ మహిళా సిబ్బంది నరసమ్మ చుక్కమ్మ విజయలక్ష్మి బాలయ్య, కెవికె భూసార పరీక్షా నిపుణులు స్వామి తదితరులున్నారు.

అక్సానిపల్లిలో జెండావిష్కరణ

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ మండల పరిధిలోని అక్సానిపల్లి గ్రామంలో సద్గురు సుందర పరమాత్మ ఖాజ్వ హయాజ్ మరియు పియునాచి కలందర్ మిర్జాయి జెండా ఆవిష్కరణ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం 27 గంటల భజన కార్యక్రమం ఏకధాటిగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వట్టిపల్లి వెంకట కాజా దర్గా హసన్ దాస్ సబ్జాదు(ముకుంద రావు) పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్ మోహన్ రెడ్డి, అక్సాన్పల్లి పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఖాదిరాభాద్ రమేష్, మాజీ సర్పంచ్ హరి నారాయణ వర్మ, రామ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకట్ గౌడ్, అంజయ్య, మొగులయ్య గౌడ్, కిష్టయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన క్రీడాకారునికి సంతాపం

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు పులికాశి సంపత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న రవాణా బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. కాసేపు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో అక్కన్నపేట మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, సింగల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కష్టజీవుల పత్రిక నవతెలంగాణ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



కష్టజీవుల, కార్మికుల, ఉద్యోగుల పత్రిక నవతెలంగాణ అని నారాయణఖేడ్ తహసీల్దార్ భాస్కర్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ నవతెలంగాణ ఉంటుందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తున్నదన్నారు. నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలియజేస్తున్నదన్నారు.. ఈ కార్యక్రమంలో డిటి రాజు కుమార్, డిటి రాజు, ఆర్ఐ మాధవరెడ్డి, నారాయణఖేడ్ నవతెలంగాణ విలేఖరి అరుణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివకుమార్, రెవెన్యూ సిబ్బంది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు బానిసైన కొడుకును నరికి చంపిన తండ్రి

చంపేసి పోలీసులకు లొంగిపోయిన తండ్రి దుర్గయ్య

నవతెలంగాణ-మనోహరాబాద్



ప్రతి రోజు మద్యం తాగి వచ్చి తల్లిదండ్రులను వేదించడంతో పాటు మంచిగా ఉండాలని నచ్చ చెప్పే తల్లితండ్రులను చంపేస్తానని బెదిరించడంతో పాటు మద్యం తాగి వచ్చి తండ్రి దుర్గయ్యతో గొడవకు దిగిన కొడుకును నిద్రిస్తున్న సమయంలో కత్తితో నరికి చంపి ఆ తరువాత పోలీసులకు లొంగిపోయిన సంఘటన మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట గ్రామంలో జరిగింది. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన తూప్రాన్ సీఐ రంగ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన మాదాసు దుర్గయ్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా చిన్న కొడుకు మాదాసు శ్రీకాంత్ (29) తాగుడుకు బానిపై ప్రతి రోజు మద్యం, గంజాయి లాంటి మత్తుపదార్థాలకు అలవాటు పడ్డాడు. శ్రీకాంత్ ఎలాంటి పనులు చేయకుండా జులాయిగా తిరుగుతుండడంతో పాటు ప్రతి నిత్యం మద్యం తాగి వచ్చి తల్లిదండ్రులతో గొడవకు దిగేవాడు. కన్న కొడుకు మంచిగా ఉండాలని ప్రయోజకుడు కావాలని అనుకునే తండ్రి దుర్గయ్య కొడుకు చేసే పనులతో విసిగిపోయాడు. కొడుకు శ్రీకాంత్‌ను తండ్రి మంచిగా ఉండాలని ఎన్ని సార్లు చెప్పినా వినేవాడు కాదు. దానికి తోడు మంచిగా ఉండాలని చెప్పే తల్లిదండ్రులను చంపేస్తానంటూ బెదిరించేవాడు. ప్రతి నిత్యం కొడుకు తాగి వచ్చి వేదించడంతో తండ్రి దుర్గయ్య తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ప్రతి రోజులాగే గురువారం రాత్రి మద్యం తాగి వచ్చి తండ్రి దుర్గయ్యతో గొడవకు దిగాడు. దాంతో దుర్గయ్య మనస్థాపానికి గురై మద్యం మత్తులో నిద్రిస్తున్న కొడుకు మాదాసు శ్రీకాంత్‌ను కత్తితో దాడిచేసి నరికి హత్య చేశాడు. అనంతరం తానే తన కొడుకును నరికి చంపేసినట్టు తెలిపి మనోహరాబాద్ పోలీస్టేషన్‌లో లొంగిపోయాడు. తూప్రాన్ సీఐ రంగ కృష్ణ, మనోహరాబాద్ ఎస్ సుభాష్‌గౌడ్‌లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి శవాన్ని పోస్టు మార్టంకై తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దుర్గయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు.

నిరంతర అభివృద్ధి మా లక్ష్యం

- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- జిన్నారం మండలంలో రూ.3.90 కోట్ల

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-జిన్నారం



మారుమూల ప్రాంతాల నిరంతర అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తున్నట్టు పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండలంలోని అండూర్, రాళ్లకత్వ, సోలక్పల్లి, ఊట్ల, కొర్లకుంట, జిన్నారం, జంగంపేట, వావిలాల, అలీనగర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.3.90 కోట్ల నిధులతో సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు చెప్పారు. అన్ని ప్రాంతాల్లో జనాభా పెరుగుదల నేపథ్యంలో నిధులను ప్రణాళిక బద్ధంగా కేటాయిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రామాభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నావ న్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో సమిష్టి భాగస్వామ్యం అవసరమన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బృందాన్ని నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండలం మాజీ ఎంపీపీ దమ్మ గౌని రవీందర్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడక ంచి వడ్డే కృష్ణ, మాజీ ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ గంగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు కోసం ఏడవ రోజు అర్థ నగ్న ప్రదర్శన

నస్కల్ గ్రామస్థుల రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-నిజాంపేట



నస్కల్ గ్రామానికి బీటి రోడ్డు వేయాలని గ్రామస్తులు రోజుకో తరహాలో నిరసన తెలుపుతున్నారు. రిలే నిరాహార దీక్షల సందర్భంగా ఎల్లం యాదవ్ మాట్లాడుతూ ఏడు రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వంగాని, అధికారులు కాని స్పందించకపోవడం శోచనీయమన్నారు. నందగోకుల్, నగరం, నస్కల్, రాంపూర్, నుంచి మండల కేంద్రానికి రావాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నామని, కంకర రోడ్డు వేసి విడిచి పెట్టారని, బీటి వేసినట్లయితే ఇబ్బందులు తొలిగిపోతాయన్నారు. అధికారులు వచ్చి తూతూ మంత్రంగా పొంతన లేని సమాధానాలు చెప్పి వెళ్లిపోతున్నారని, కార్యరూపం దాల్చే మాటలు చెప్పడం లేదన్నారు. అధికారులు పాలకులు వచ్చి సమాధానం చెప్పే వరకు దీక్షలను విరమించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్య, నర్సింలు, పంగరాజు, మెట్టు లింగం, దేశెట్టి రాజు, మురళి, శ్రీనివాస్, సాకలి శ్రీనివాస్, పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
శనివారం | 18 జనవరి 2025 | www.navatelangana.com

ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ, బ్యాంకింగ్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆర్ఆర్‌బి, ఎస్ఎస్‌సీ మరియు బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఫౌండేషన్ కోర్సుకు ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని 15-02-2025 నుంచి బీసి స్టడీ సర్కిల్ సంగారెడ్డిలో 100 రోజుల శిక్షణ నిర్వహించనున్నట్టు సంగారెడ్డి జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ టి.ప్రవీణ్ తెలిపారు. అర్హులైన సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ ఇతర అభ్యర్థులు www.tgbcstudycircle.cgg.gov.in ద్వారా 20-01-2025 నుండి 09-02-2025 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.అభ్యర్థి తల్లిదండ్రుల ఆదాయం ఏడాదికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షల లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు ఉండాలన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎంపిక ఉంటుందన్నారు. ఇంటర్మీడియట్ డిగ్రీ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ 12-02-2025 నుంచి 14-02-2025 వరకు ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 08455-277015, 9949592991లను లేదా సంగారెడ్డిలోని బీసీ స్టడీసర్కిల్ కార్యాలయంలో ఆఫీస్ వేళల్లో నేరుగా సంప్రదించాలన్నారు.

పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

నవతెలంగాణ-హత్నూర



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్‌కార్డులు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని గుండ్ల మాచినూర్ సర్వేను శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామస్థాయిలోని అధికారులు ప్రతీ ఇంటికి వెళ్లి రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి కుటుంబాన్ని సర్వే నిర్వహించి.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు లేని కుటుంబాలను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక వెంట వెంటనే అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి శంకర్, ఎంపీఓ, గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక కారణాలతో టోల్ ఫ్రీ నెంబర్ మార్పు

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలపై సందేహాలు, ఫిర్యాదుల కోసం గతంలో కేటాయించిన 08455-272233 నెంబర్ సాంకేతిక కారణాలతో పనిచేయట్లేదని.. దానిని 08455-276155కి మార్పు చేసినట్లు కలెక్టరేట్ ఏవో పరమేశ్వర్ తెలిపారు. నూతన టోల్ ఫ్రీ నెంబర్ 08455-276155ని కేటాయించినట్లు తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.నూతన నెంబర్‌కు తమ ఫిర్యాదులను వినతులను తెలియజేయాలన్నారు.

రేషన్ కార్డుల నమోదుకు ఇంటింటి సర్వే

నవతెలంగాణ-న్యాల్‌కల్

రేషన్‌కార్డు లేనివారు, కొత్తగా అర్హులైన లబ్ధిదారులు రేషన్‌కార్డు కోసం పంచాయతీ కార్యదర్శుల వద్ద ఫామ్ ద్వారా.. ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రాజశేఖర్ సూచించారు. మండలంలోని చీకుర్తి, ముంగి, మామిడిగి, హద్నూర్, అత్నూర్, రత్నాపూర్, రేజింతల్, మిర్జాపూర్ (బి), గుంజేటి తదితర గ్రామాల్లో రేషన్ కార్డుల నమోదు, చేర్పులు కోసం పంచాయతీ కార్యదర్శులు ప్రజల వద్దకు వెళ్లి శుక్రవారం సర్వే చేపట్టారన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సరేలో అధికారులు ధనరాజ్, క్రిష్ణ ప్రతాప్ రెడ్డి, సంతోష్ కుమార్, మల్లేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని నూతన ఎంపీడీవో కార్యాలయానికి రూ.40 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తాజా మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులున్నారు.



సీసీరోడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బీరప్ప బస్తీలో సీసీరోడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని 11వ వార్డు బీరప్ప బస్తీలో మున్సిపల్ నిధులతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను మాజీ వార్డు మెంబర్ శారదమ్మతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యత విషయంలో రాజీపడకుండా నిర్మాణం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి,కళ్యాణ్ కాలనీవాసులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్స్ పంపిణీ

నవతెలంగాణ-సంగారెడ్డి

తొంట అశ్విన్ జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు పోతిరెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్స్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తొంట(శివలీల) కవిత మాట్లాడుతూ.. వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు అయిన కీర్తిశేషులు అశ్విన్‌కి పిల్లలు అంటే చాలా ఇష్టం అని.. ఆయన జయంతి సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్స్ పంపిణీ చేయడం సంతృప్తినిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కుమారుడుఉజ్వల్ జయంత్, కూతురు కృతిక జనజాగృతి సేన అధ్యక్షుడు బంగారు కృష్ణ, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా బాండ్ల పంపిణీ

నవతెలంగాణ-జిన్నారం

సామాన్య కుటుంబాలకు చేదోడువాదోడుగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా సౌకర్యం కల్పిస్తున్నదని ఆ సంస్థ డీజీఎం నరేందర్ అన్నారు. మండల పరిధిలోని జంగంపేట గ్రామపంచాయతీ ఆవరణంలో బీమా చేసిన లబ్ధిదారులకు బాండ్లను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్, స్థానిక నాయకుల చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. 55 ఏండ్ల లోపు వయసు కలిగిన వాళ్లకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ శ్రీధర్ యాదవ్, ఎగ్జిక్యూటివ్స్ తిరు మహేష్, వంశీనాథ్, విశాల్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం



నవతెలంగాణ-మునిపల్లి

సీపీఎస్ ఉద్యోగుల జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన ముద్దం సిద్దారెడ్డిని బుదేరా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాల బుదేరాలో పౌరశాస్త్ర అధ్యాపకుడు, టీజీఎల్ ఏ 711 రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తూ సిపిఎస్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంపిక కావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అలాగే ఇంకా ఎన్నో పదవులు అధిరోహించి ఉపాధ్యాయ వర్గానికి ఉపన్యాస వర్గానికి సేవలందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల బృందం ఎల్ సుధాకర్, మారుతి, ఉదయ్ ప్రసాద్, కాటి అబ్బయ్య, జి రమేష్, సాయిబాబా, జితేందర్, కవిత, షాజహాన్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా అధికారంలోకి రావాల్సిందే

గ్రామ గ్రామాన ఎర్రజెండా రెపరెపలు..

నవతెలంగాణ-సంగారెడ్డి, కంది

ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా అధికారంలోకి రావాల్సిందేనని సీపీఐ(ం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. సాయిలు, నర్సింలు అన్నారు. పార్టీ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా జిల్లా కమిటీ పిలుపు మేరకు శుక్రవారం సంగారెడ్డిలోని స్థానిక న్యూ బస్టాండ్ దగ్గర సీపీఐ(ఎం) జెండాను సాయిలు, కంది, చర్లగూడెం, ఎద్దు మైలారం, ఎర్దనూర్ తదితర గ్రామాల్లో నర్సిములు ఆవిష్కరించారు. ఆయా సందర్భాల్లో వారు మాట్లాడుతూ.. ప్రభుత్వాల మెడలు వంచి ప్రజల జీవన పరిస్థితిని మార్చుకోవడం కోసం ప్రజలు ఉద్యమించాలన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నికల బిల్లును అమోదింపజేసేందుకు 189వ రాజ్యాంగ సవరణకు బీజేపీ శ్రీకారం చుట్టిందని విమర్శి ంచారు. ఉభయ సభల్లో బిల్లు ఆమోదం పొందదనే ఉద్దేశంతో సెలెక్ట్ కమిటీకి పంపిందని గుర్తు చేశారు. ఇప్పటికే దేశంలోని చిన్నాచితక పార్టీలను నయానా, బయానా బెదిరిస్తూ, బుజ్జగిస్తూ బిల్లును ఆమోదింపజేసుకు నేందుకు కుట్రలు పన్నుతోందన్నారు. దేశంలోని లౌకిక పార్టీలన్ని ఒక్కతాటిపైకి వచ్చి పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ నుంచి నాలుగు లేబర్‌కోడ్‌ల మార్గదర్శకాలు అమల్లోకి రానున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫలితంగా కార్మికులు సమ్మె చర్చల హక్కులను కోల్పోతారని చెప్పారు. ఈ మార్గదర్శకాలు యాజమా న్యాలకు చుట్టాలు కాగా, కార్మికుల మెడపై కత్తుల్లాంటివని వ్యాఖ్యానించారు. ఇండియాబ్లాక్‌లో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ లేబర్‌కోడ్‌ల మార్గదర్శకాలను తాను అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు జరగకుండా అడ్డుకోవాలని సూచించారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం అందుకు సానుకూలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 26 నుంచి అమలు చేయనున్న రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మొదలైన సంక్షేమ పథకాల్లో నిజమైన పేదలనే లబ్దిదారులుగా ఎంపిక చేయాలని కోరారు. జాబ్ కార్డులు, రేషన్ కార్డులను ప్రాతిపదికగా తీసుకుంటే, అవి లేని వారికి అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా 25న భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్ హాజరవుతారని తెలిపారు.

పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ.. గ్రామ సభల్లో అర్హులను గుర్తించి ఎంపిక చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాకుండా శాశ్వత ప్రాతిపదికన ప్రజలకు మేలు జరిగేలా పథకాలను అమలు చేయాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏడో గ్యారంటీ అయిన ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ అనే అంశాలు కాంగ్రెస్ ఏడాది పాలనలో కానరావడం లేదని ఎద్దేవా చేశారు. ఫార్మా సిటీ, ఫోర్త్ సిటీ పేరిట వేల ఎకరాల భూ సేకరణ సరికాదన్నారు. అలాగే హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూలగొట్టడాన్ని ఆయన తప్పు పట్టారు. గత సర్కార్ బాటలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పయనిస్తోందని విమర్శించారు. ఈనెల 25 నుంచి సంగారెడ్డిలో జరగనున్న పార్టీ రాష్ట్ర మహాసభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డిలో పార్టీ నాయకులు మహేష్ కుమార్, లక్ష్మీనారాయణ, మధుకర్, రాజు, జయరాజ్, రాజు, మల్లేశం, ఎల్లేష్, కందిలో మండల కన్వీనర్ ఎస్.శ్రీనివాస్, నరసింహులు, ఆనంద్, సుజాత, షబానా, నసీమా, రాజేష్, రాజ మల్లయ్య మల్లయ్య, నవెందర్, శేఖర్, నరసింహులు,రత్నయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలోని అస్తాబల్‌లో పార్టీ జెండాను శాఖ కార్యదర్శి కొత్తపల్లి మహేష్ ఎగురవేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పి.అశోక్, బి. లక్ష్మీలు మాట్లాడుతూ.. పేదల, కార్మికుల, ఉద్యోగుల, కష్టజీవుల, హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సీపీఐ(ఎం) అన్నారు. ఈనెల 25 నుంచి 28 వరకు పార్టీ రాష్ట్ర మహాసభలు మొట్టమొదటిసారిగా సంగారెడ్డిలో నిర్వహిస్తున్నారని.. ఈ మహాసభలకు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బృందాకారత్, బి.వి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఆహ్వాన సంఘం అధ్యక్షులు చుక్క రాములు, కేంద్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు, హాజరవుతా రన్నారు. ఈనెల 25న జరగనున్న భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మురళి, బాల్రాజ్, శివకుమార్, ప్రవీణ్, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : ప్రజా సమ్యలకు శాస్త్రీయబద్ధంగా పరిష్కారం చూపే ఎర్రజెండా అధికారంలోకి వస్తేనే ప్రజలందరూ సుఖశాంతులతో జీవిస్తారని పార్టీ సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అన్నారు. పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలు జయప్రదం చేయాలని గ్రామాల్లో ఆఫీస్ దగ్గర పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటం నిర్వహించే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలన్నారు. దేశంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు.. ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తునదన్నారు. మతోన్మాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాల న్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ.. దేశాభివృద్ధి, దేశ రక్షణ పక్కనపెట్టిందని విమర్శించారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలి.. ప్రజలందరికీ తిండి, బట్ట, కూడు, పని రావాలి అంటే ఎర్రజెండా అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అనిల్, ఎండి ఖయ్యూం, మనేష్, భూషణం, సఫియా బేగం, బిస్మిల్లా తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల సందర్భంగా మండలంలోని గంగారం, కోనాపూర్, మారేపల్లి, అనంతసాగర్, కొండాపూర్, మునిదేవునిపల్లి, మాందాపూర్, తేర్పాల్, మల్లేపల్లి, మన్నాన్పల్లి గ్రామాల్లో పార్టీ మండల కమిటీ సభ్యులు శుక్రవారం జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కే.రాజయ్య మాట్లాడుతూ.. దేశంలోని లౌకిక పార్టీలన్ని ఒక్కతా టిపైకి వచ్చి పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ నుంచి లేబర్‌కోడ్‌ల మార్గదర్శకాలు అమల్లోకి రానున్నా యన్నారు. దాంతో కార్మికులు సమ్మె చర్చల హక్కులను కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ మండల కమిటీ సభ్యులు బాబురావు మాట్లాడుతూ.. గ్రామ సభల్లో అర్హుల ను గుర్తించి ఎంపిక చేయాలని సూచించారు. శాశ్వత ప్రాతిపదికన ప్రజలకు మేలు జరిగేలా పథకాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ప్రవీణ్, అమృతమ్మ, నరసింహారెడ్డి,మైపాల్ రెడ్డి, శాఖకార్య దర్శిలు సంజీవులు, రత్నయ్య, వెంకయ్య, వెంకటేశం, రాజు, సోలోమోన్, సుదర్శన్, శ్యామమ్మ,వినోద,ఎల్లేష్ పాల్గొన్నారు.

కంగ్టి : మండల కేంద్రంలో శాఖ కార్యదర్శి సంగ్రామ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నిరంతరం కార్మిక, కర్షకుల పక్షాన ముందుండి పోరాడే ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అని కొనియాడారు.పార్టీ రాష్ట్ర మహాసభలు నాలుగు రోజుల పాటు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతాయని.. మొదటి రోజైన జనవరి 25న భారీ బహిరంగ సభ ర్యాలీ ఉంటుందన్నారు. వేల సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో కేవీపీఎస్ మండల నాయకులు రాహుల్, సీపీఐ(ఎం)నాయకులు సతీష్, దేవిదాస్,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

హత్నూర : మండల పరిధిలోని దౌల్తాబాద్‌లో సీపీఐ(ఎం) జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకులు బి మహిపాల్ మాట్లాడుతూ.. ఎక్కడ ప్రజా సమస్య ఉంటే అక్కడ, ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ నేనున్నానంటూ అండగా నిలిచి బాధితులకు భరోసానిస్తున్న పార్టీ సీపీఐ(ఎం) అని కొనియాడారు. అలాంటి పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలు సంగారెడ్డిలో జరుగుతున్నందున.. 25న జరిగే భారీ బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు కే శేఖర్, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

















క్షేత్రస్థాయిలో సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-చౌటకూర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రధాన పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. చౌటకూర్ మండలంలోని సుల్తాన్పూర్, సరాఫ్‌పల్లి గ్రామాలను శుక్రవారం ఆమె సందర్శించి, సర్వే బృందాల పనితీరును తనిఖీ చేశారు. సర్వే కోసం నియమించిన బృందంలోని సిబ్బంది అందరు వచ్చారా లేదా అని పరిశీలిం చారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ.. సర్వేలో తప్పులు లేకుండా భాద్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతీ లబ్ధిదారుడి వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలన్నారు. ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియలో సరైన డేటాను సేకరించాలన్నారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఖచ్చితత్వంతో ఈ ప్రక్రియను నిర్వహించాలని స్పష్టం చేశారు. సుల్తాన్పూర్ ,సరాఫ్ పల్లి గ్రామాల్లో కలెక్టర్ స్వయంగా పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, వారి పరిస్థితులను సమీక్షించారు. లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి, వారికి ఉన్న వ్యవసాయ భూమి, కుటుంబం సభ్యుల వివరాలు, పథకాలకు అర్హత వంటి అంశాలను ఆమె సర్వే బృందాలతో కలిసి పరిశీలించారు. సర్వే ప్రక్రియలో ప్రజలను స్థానిక నాయకులను భాగస్వాములుగా చేసి, ప్రజలతో నేరుగా మమేకమవడం ద్వారా తగిన సమాచారం సేకరించాలని, ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా చూడటమే అధికారుల కర్తవ్యం అని అన్నారు. రైతు భరోసా పథకం ద్వారా చిన్న రైతులకు, పేద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది రైతులకు లబ్ధి చేకూర్చే ప్రయత్నంలో భాగంగా, అర్హులైన రైతులను గుర్తించేందుకు సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో గృహిణులకు నివాసాలను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సంక్షేమాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. సర్వే పూర్తిగా పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చూడాలని.. సర్వే ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. సర్వే బృందాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని.. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అందోల్ ఆర్డీఓ పాండు, చౌటకుర్ మండల తహసీల్దార్ కిరణ్ కుమార్, పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతీ రైతుకి రైతు భరోసా

ట్రైయినీ కలెక్టర్ మనోజ్

నవతెలంగాణ-ఝరాసంగం

అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందే విధంగా సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సంగారెడ్డి ట్రెయినీ కలెక్టర్ మనోజ్ సూచించారు. మండల పరిధిలోని చిలేపల్లి, ఎల్గోయి, కొల్లూర్, దేవరంపల్లి, చీలేమామిడి, గుంతమర్పల్లి, సంఘం కె, బిడెకన్న, గ్రామాల్లో రైతు భరోసా పథకంలో భాగంగా సాగుకు యోగ్యం కానీ భూముల వివరాల సర్వేను రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు శుక్రవారం నిర్వహించారు. చీలేపల్లి, చిలేపల్లి తండా గ్రామాల్లో ఈ సర్వేలో ట్రెయినీ కలెక్టర్ మనోజ్ పాల్గొన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అలాగే ఎల్గోయి గ్రామంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి పాల్గొని సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తిరుమలరావు, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, సర్వేయర్ నర్సింలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, పంచాయతీ కార్యదర్శి నర్సింలు, ఏఈఓలు సుకుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



నవతెలంగాణ-రాయికోడ్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం అని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ అంజయ్య అన్నారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మండలంలోని నిరుపేద రోగులకు ఆయా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. ప్రజాపాలనలో నిరుపేదలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, మాజీ మార్కెట్ చైర్మెన్ ఏసయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్, డైరెక్టర్ విట్టల్, నాయకులకు జ్ఞానేశ్వర్, సతీష్, వెంకటేశం, మారుతిరావు,శివకుమార్, దుర్గేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వినాయక జయంతి వేడుకలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్ గ్రామ శివారులో వెలసిన వరసిద్ధి వినాయక 225వ జయంతి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం వందలాది సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చి.. ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఆలయానికి తోగుట మాధవనంద సరస్వతి మహారాజ్ విచ్చేసి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ వీరమని రాజ్ కుమార్, మల్లికార్జున్ తదితరులున్నారు.



రామచంద్రాపురం అభివృద్ధికి సహకరించండి

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డిని రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పనగేష్ శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. డివిజన్లో జరుగుతున్న పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి అయ్యేవిధంగా చూడాలన్నారు. అదేవిధంగా రామచంద్రాపురం శ్రీనివాస్‌నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న బాలవిహార్ పార్క్‌లో ఇంకా మిగిలి ఉన్న పనుల గురించి జోనల్ కమి షనర్ పర్యటించాలని కార్పొరేటర్ కోరారు. త్వరలో రామ చంద్రాపురం డివిజన్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను తిలకిస్తానని ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ తెలిపారని కార్పొరేటర్ చెప్పారు. రామచంద్రాపురం డివి జన్లో జరగాల్సిన అభివృద్ధి పనుల కోసం కార్పొరేటర్ జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భర్త నగేష్, నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణానికి స్థల పరిశీలన



నవతెలంగాణ-మనూర్

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా నమూనా ఇల్లును నిర్మించేందుకు మండలం కేంద్రంలో జిల్లా పీడీ చలపతిరావు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. నాగలిగిద్దా మండల కేంద్రంలో నిర్మాణం ప్రకారం ప్రతీ గ్రామంలో నిర్మాణం చేయాలని లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలం స్పెషల్ ఆఫీసర్ బలరాం, ఎంపీడీఓ మహేష్ రావు తదితరులు పాల్గొన్నారు.



న్యాల్‌కల్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణం కోసం జిల్లా హౌసింగ్ పీడీ చలపతిరావు పరిశీలన చేశారు. ఇక్కడ నిర్మించే నమూనా ప్రకారమే.. లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో రాజశేఖర్, ఎంపీఓ సురేష్ సిబ్బంది ఉన్నారు.

ప్రజల పక్షమే నవతెలంగాణ పత్రిక

- ఎంపీడీవో రవిశ్వర్ గౌడ్, ఎస్ఐ సత్యనారాయణ



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

నేటి సమాజంలో నవతెలంగాణ పత్రిక ప్రజల పక్షంగా పనిచేస్తుందని హవేలీ ఘనపూర్ ఎంపీడీవో రవిశ్వర్ గౌడ్, ఎస్సై సత్యనారాయణలు అన్నారు. మండలంలోని ఎంపీడీవో పోలీస్ స్టేషన్ కార్యాలయాల్లో నవతెలంగాణ క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవతెలంగాణ పత్రిక ప్రజల సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తుందని, ప్రజలకు తెలియని విషయాలను పత్రిక ద్వారా సమాజానికి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సమీరుద్దీన్, ఎస్బి కానిస్టేబుల్ స్వామి, పోలీస్ సిబ్బంది, ఎంపీడీవో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల కేంద్రంలోని ఉల్లితిమ్మయపల్లి గ్రామంలో అధికారులు నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా పథకాల సర్వేను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉల్లి తిమ్మాయపల్లి గ్రామంలో అధికారులు నిర్వహిస్తున్న సర్వేను అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, ఎవరికి ఇబ్బందులు కలగకుండా సర్వే చేసి నివేదిక అందించాలని చేగుంట తహశీల్దార్ నారాయణ, ఎంపీడీవో చెన్నారెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రశాంత్, డిటి శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేను పరిశీలించిన జెడ్పీ సీఈఓ



నవతెలంగాణ-నిజాంపేట

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాల సర్వేలో భాగంగా మెదక్ జెడ్పీ సీఈఓ ఎల్లయ్య శుక్రవారం చల్మెడ గ్రామంలో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వే, రైతు భరోసా సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజీ రెడ్డి, ఆర్ఐ ప్రీతి, ఏఈఓ శ్రీలత, పంచాయతీ కార్యదర్శి వెంకట నర్సింహ రెడ్డి, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత మాసోత్సవంపై అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని నంద గోకుల గ్రామంలో రోడ్డు ప్రమాదాల మాసోత్సవంలో భాగంగా కళాకారులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదానికి గురవుతు యువత ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. గంజాయి మత్తులో చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్న యువతరం మారాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సారథి కళాకారులచే మాట, పాటలతో ఉత్సాహాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఎల్ల సిద్ధులు, టీమ్ లీడర్, కారంగుల మాధవి, శివల్ల కృష్ణ, బిట్ల ఎల్లయ్య, నందుర్ల శేఖర్, జింక దేవదాస్, టేక్మాల్ విజయలక్ష్మి, ఆశ రామారావు, కమ్మరి నరసయ్య, తుమ్మల ఎల్లయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బ్యాంకులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

- భద్రత కట్టు దిట్టంగా చూసుకోవాలి
- ఎస్పీ ఉదయ్ కుమారు రెడ్డి



నవతెలంగాణ-మెదక్

మెదక్ పట్టణంలోని బ్యాంకులలో భద్రత కట్టుదిట్టంగా ఏర్పాటు చేసుకుని సీసీ కెమెరాలను నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మెదక్ జిల్లా లో ఉన్న అన్ని బ్యాంక్ మేనేజర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ప్రాంతాన్ని పర్యవేక్షించడానికి వ్యూహాత్మకంగా బ్యాంక్ ముందు, బ్యాంక్ లోపల మంచి సీసీ కెమెరా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేయడానికి చొరబాట్లను గుర్తించడానికి ఆధునిక అలారం వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎటిఎంలకు మనీ తీసుకొని వెళ్లేటప్పుడు సెక్యూరిటీ సిబ్బందికి కేటాయించిన ఆయుధాన్ని కలిగి ఉండి ఎల్లపుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటిఎంలో అలారం, సీసీ కెమెరాలు ఎల్లప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. బ్యాంక్ చుట్టు ప్రక్కల ఎవరైనా అపరిచితులు అనుమానస్పదంగా తిరుగుతున్నట్లు కనిపిస్తే సెక్యూరిటీ సిబ్బంది, వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందిచాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

దైవచింతనతోనే సన్మార్గం అలవడుతుంది

- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



నవతెలంగాణ-శివ్వంపేట

ప్రతి ఒక్కరూ కూడ దైవచింతన కలిగిఉండాలని, భగవత్ స్మరణతోనే సన్మార్గం అలవడుతుందని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని గంగాయిపల్లి ఓంపాజిల్ నగర్ అప్పగారి ఆశ్రమంలో ఆశ్రమ నిర్వాహకులు బొట్టు నర్సిములు చిష్టి, నాయబ్ దాస్ చిష్టి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరుగుతున్న ఆశ్రమ 43వ ఆరాధనోత్సవాలలో శుక్రవారం ఆమె ముఖ్య అతిథిగా ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వమత సమ్మేళనంగా ప్రతి సంవత్సరం గంగాయిపల్లి దర్గాలో అత్యంత వైభవంగా ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే సునీతారెడ్డికి శాలువాలతో ఘనంగా సన్మానించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమ్, పట్టణ అధ్యక్షులు పంబళ్ల బిక్షపతి, కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి సిలువేరి వీరేశం, మాజీ వైస్ ఎంపీపీ జ్యోతి ఆంజనేయులు, తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, చింత స్వామి, సుధాకర్ రెడ్డి, కమ్మరి కృష్ణ, కుక్కల ముత్యాలు, రాసుపల్లి రమేష్, మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఉప్పల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై గ్రామాలలో సర్వే

- సర్వేను పరిశీలించిన ఆర్డీఓ



నవతెలంగాణ-మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుంచి ప్రారంభిస్తున్న నాలుగు పథకాలపై ముఖ్యమంత్రి ఆదేశాలతో రెవెన్యూ వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో గ్రామాలో సర్వే చేపట్టారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలపై అధికారులు సర్వే చేపడుతున్నారు. శుక్రవారం మండలంలోని వెంకటాపురం అగ్రహారం గ్రామంలో రైతు భరోసా పథకంపై సర్వే చేపట్టారు. గ్రామంలో రైతు భరోసా కింద అర్హులైన వారి పేర్లను సేకరించారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, పంటలు వేశారాలేదా, బీడుగా ఉన్నాయా, భూములను రియల్ ఎస్టేట్‌లుగా మార్చారా అనే దానిపై గ్రామంలో మనోహరాబాద్ తహశీల్దార్, వ్యవసాయ శాఖ ఏవో స్రవంతి ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమానికి తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి పరిశీలించి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులపై, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కౌశికారెడ్డి, ఆర్ఐ దీక్షిత్, నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నల్ల పోచమ్మ దేవాలయ వార్షికోత్సవం

- వార్షికోత్సవానికి హాజరై ఎమ్మెల్యే సునీత రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని పాత తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న శ్రీ శీతల మాత, నల్ల పోచమ్మ దేవాలయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు రంగంపేట పీఠాధిపతి మాధవానంద స్వామి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు దైవ సందేశాన్ని బోధించారు. ఈ వార్షికోత్సవానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే సునీత రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చవిటి జగదీష్, దశరథ, గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



సమయానికి విధులకు హాజరు కాని ఎంపీడీఓ

- సమయం 11 గంటలు దాటినా పెద్ద సారు విధులకు రాడు
- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడమే అలుసు
- మండల బాధ్యతలను చూసే పెద్ద సారే ఇష్టానుసారంగా విధులకు హాజరు
- చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటున్న మండల ప్రజలు



నవతెలంగాణ-శివ్వంపేట

మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ గుప్త విధుల పట్ల సమయ పాలన పాటించడం లేదు. ఉదయం 11 గంటలు కావొస్తున్నాగాని ఎంపీడీఓ కార్యాలయానికి రావడం లేదు. మండల అభివృద్ధి బాధ్యతలు చూసే ఎంపీడీఓనే సమయానికి విధులకు హాజరు కాకుంటే కింది స్థాయి సిబ్బంది పరిస్థితేంటో మనకు ఇట్టే అర్థమైపోతుంది. శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీడీఓ కార్యాలయానికి మండల విలేఖరుల బృందం వెళ్లగా ఎంపీడీఓ కుర్చీ, ఇతర శాఖల అధికారుల కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. విలేకరులు ఎంపీడీఓకు ఫోన్ చేయగా తాను శబాష్ పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం చేస్తున్న సర్వేలో ఉన్నానని బదులియ్యగా శివ్వంపేట ఎంపీడీఓ ఆఫీస్ నుంచి విలేఖరుల బృందం వెంటనే శబాష్ పల్లి గ్రామానికి వెళ్లగా అక్కడ కూడ ఎంపీడీఓ నాగేశ్వర్ లేరు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శిని సర్వే కోసం ఎంపీడీఓ వచ్చిన విషయమై అడుగగా తాను గ్రామంలో ఉదయం 8 గంటల నుంచి ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్నామని, కాని ఇక్కడికి ఎంపీడీఓ సార్, మరెవ్వరు కూడ రాలేదని బదులివ్వడం జరిగినది. మండలానికి పెద్ద సారే ఇలా సమయపాలన పాటించకపోతే ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కింది స్థాయి సిబ్బందిని గాడిన పెట్టాల్సిన మండల బాస్ తన విధులకు సమయానికి రాకుంటే మండలంలో కింది స్థాయి సిబ్బంది పరిస్థితి ఎంటో అర్థమైపోతుందని మండల ప్రజలు మండిపడుతున్నారు. తాను బాధ్యతలను సరిగా నిర్వర్తిస్తూ, తన సహచర సిబ్బందితో పూర్తి స్థాయిలో విధులు నిర్వర్తింపజేయడంలో ఎంపీడీఓ పూర్తిగా విఫలమయ్యారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఎంపీడీఓ, కింది స్థాయి మండల అధికారులు సమయపాలన పాటించడం లేదని, అధికారులు ఇష్టానుసారంగా విధులు నిర్వహించడంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు రావడమే కాకుండా ప్రజాపాలన ఫలాలు ప్రజలకు అందించలేకపోతుందని పలువురు నాయకులు మండిపడుతున్నారు. ఎంపీడీఓ సమయపాలన పాటించకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి శాఖపరమైన చర్యలు చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బందికి యువకుల చేయూత



నవతెలంగాణ-శివ్వంపేట

గత నాలుగైదు నెలలుగా ప్రభుత్వం నుంచి వేతనాలు రాకపోవడంతో గ్రామపంచాయతీ కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం గ్రహించిన పిల్లుట్ల గ్రామ యువకులు తమకు తోచిన విధంగా జమచేసి గ్రామపంచాయతీ కార్మికులకు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పెద్దపులి రవి మాట్లాడుతూ తమ కుటుంబాన్ని సైతం లెక్క చేయకుండా, తమ ఇంట్లో ఎన్ని పనులున్నాగాని కాదనకుండా పొద్దు పొడవక ముందే గ్రామాన్ని శుభ్రంగా చేసి, గ్రామస్తులు అనారోగ్యం బారిన పడకుండా గ్రామానికి ఎన్నో రకాలుగా సేవలందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. అతి చిన్న వయసులో కూడ ఎంతో పెద్దదిగా ఆలోచించి గ్రామపంచాయతీ కార్మికులకు నిత్యావసర సరుకులు అందించడంలో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈకార్యక్రమంలో బీజేపీ గ్రామకమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ ప్రధానకార్యదర్శి గుల్లయ్యగారి సుదర్శన్, పిల్లి ఏసాములు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బాసంపల్లి శ్రీధర్ గౌడ్, గుల్లయ్యగారి శ్రీనివాస్, శ్రీశైలం, వేణు, విద్యాకమిటీ చైర్మన్ జింక వెంకటేష్, పెద్దపులి శంకర్, కామారం కిషోర్ రెడ్డి, మస్కురి కుమార్, పిల్లి శంకర్, బోను నర్సిములు, మ్యాదరి నరహరి, యాదగిరి, సంద్ర కుమార్, తలారి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

కొత్త పథకాలకు ముమ్మరంగా ఫీల్డ్ సర్వే నిర్వహణ

- ప్రభుత్వ లక్ష్యాలకనుగుణంగా పారదర్శక సర్వే
- సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి
- కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-నర్సాపూర్

కొత్త పథకాలకు ముమ్మరంగా సర్వే నిర్వహించనున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో చైతన్యపురి కాలనీ, నర్సాపూర్ రెడ్డి పల్లి గ్రామంలో సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. మున్సిపాలిటీలోని చైతన్యపురి కాలనీ వార్డ్ నెంబర్ 9 రేషన్ కార్డు, వెరిఫికేషన్, నర్సాపూర్ మండలం రెడ్డిపల్లిలోని నాన్ కల్టివేషన్ ల్యాండ్స్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపికకు కసరత్తు ను ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో కలిసి సర్వే పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవ సాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం, అమలు చేస్తున్నట్లు, రైతులు అనవసర అపోహలు పెట్టుకో వద్దన్నారు. రైతు భరోసా పథకానికి రూ.12 వేలు పెట్టుబడి సహాయం అందుతుందన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలను అందిం చనున్నట్లు, ఒక్కో విడతకు రూ.6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రభు త్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేస్తుందన్నారు. అర్హత వున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ద్వారా గుర్తించిన వారిలో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. గ్రామసభలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలోని వార్డుల్లో అర్హుల జాబితాల రూపకల్పన తయారు చేయాలన్నారు. అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తోన్న ఈ సర్వే ప్రక్రియలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని, భూములు, ఆదాయం, వంటి వివరాలను ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్లక్ష్యానికి తావివ్వకుండా కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి, క్రమ పద్ధతిలో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పోలీసులు పని చేయాలి

- సాయుధ దళాల శిక్షణలో ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

అంకితభావంతో పోలీసులు పనిచేయాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయుధ దళాలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కార్యాలయం పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా అదనపు ఎస్.పి. మహేందర్ ఆధ్వర్యంలో సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏఆర్ సిబ్బంది ఒక్క ఏఆర్ డ్యూటీనే కాకుండా సివిల్ పోలీసులతో సంయుక్తంగా లా అండ్ ఆర్డర్ విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏఆర్ సిబ్బంది నైపుణ్యాలను మెరుగు పర్చేందుకు, వారిని కొత్త సవాళ్లను స్వీకరించేందుకు సమాయత్తం చేసేందుకు ఏఆర్ సిబ్బందికి రోజువారిగా నిర్వహించే విధుల పట్ల, తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణతో ఉండి శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకుని తద్వారా ప్రవర్తనలో మార్పు చెందాలన్నారు. శిక్షణ ద్వారా మన జీవన విధానం మెరుగుపరచుకోవచ్చన్నారు. శిక్షణ ద్వారా సిబ్బందికి వ్యూహాత్మక నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీంతో పోలీసులు ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వర్తించే వీలు కలుగుతుందన్నారు. సమీపం నుంచి ప్రత్యర్థులను ఎదుర్కోవడం, ముష్కరులను నిరాయుధులను చేయడం వ్యూహాలను నేర్పించి స్కిల్ డెవలప్మెంట్‌లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. అలాగే పోలీసులు తమ వృత్తి నైపుణ్యాలను మర్చిపోకుండా ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటూ, శారీరక దారుఢ్యం సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. సమయం దొరికినప్పుడు ఆరోగ్యంపై దృష్టి పెట్టి ప్రతిరోజు వ్యాయామం చేసుకోవాలని పోలీసులు ఆరోగ్య పరంగా దృఢంగా ఉన్నప్పుడే బాగా పని చేయగలుగుతారని ఎస్పీ తెలిపారు.

నవోదయ ప్రవేశ పరీక్షలకు సర్వం సిద్ధం



నవతెలంగాణ-నర్సాపూర్

జవహర్ నవోదయ విద్యాలయం 2025-26 విద్య సంవత్సరానికి ఆరో తరగతిలో చేరేందుకు శనివారం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని క్లస్టర్ లెవెల్ అధికారి డాక్టర్ రవి, బ్లాక్ లెవెల్ అధికారి తారా సింగ్ తెలిపారు. శుక్రవారం పరీక్ష కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవోదయ పరీక్షల కోసం నర్సాపూర్‌లో జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ స్కూల్, విష్ణు హైస్కూల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నర్సాపూర్ పట్టణంలోని బాలుర పాఠశాలలో 216 మంది విద్యార్థులు, విష్ణు హైస్కూల్లో 173 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రానికి సరైన సమయానికి 10:30 నిమిషాలకు చేరుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విట్టల్, ఉపాధ్యాయులు సామ్యా నాయక్, శ్రీనివాస్, గుంప స్వామి, సుధాకర్, పరమేశ్వరి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ అక్రమ కేసులకు బీఆర్ఎస్ భయ పడదు

- మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త

నవతెలంగాణ-శివ్వంపేట

స్వరాష్ట్ర సాధనకోసం ఎన్నో అవమానాలను కేసులకు తలొగ్గని బీఆర్ఎస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అక్రమ కేసులకు ఎన్నడూ భయపడదని జిల్లా ఆర్థిక, ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు, శివ్వంపేట మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల అమలును మరిచి ప్రధాన ప్రతిపక్ష నాయకులు కేటీఆర్‌ను అరెస్ట్ చేయడమే లక్ష్యంగా పెట్టుకొని కేంద్ర ప్రభుత్వంతో జతకట్టి పని చేస్తుందన్నారు. పార్ములా ఈ కారు రేసు పోటీలపై నాటి మంత్రి కేటీఆర్‌పై కక్షసాధింపు చర్యలకు దిగడం సిగ్గుచేటని ఆయన మండపడ్డారు. ప్రతి రైతుకు రైతుభరోసా అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఇంతవరకు ఒక్క ఎకరాకు కూడ సీఎం ప్రభుత్వం రైతుభరోసా అందించకపోవడం దారుణమన్నారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రస్తుతం రైతుభరోసా తప్పా, రైతులపై ప్రేమతో కాదని ఆయన ఎద్దేవా చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని, కళ్యాణలక్ష్మీ రూ.లక్షలతో పాటు తులం బంగారం ఇస్తామని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం మాసం బంగారం ఇయ్యలేదని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాసంపల్లి పోచగౌడ్, కోవూరి వెంకటేష్, పిట్ల జేసీబీ సత్యనారాయణ, త్రినేష్ గౌడ్, ముద్దగల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.



సాగుకు పనికిరాని భూములపై సర్వే



నవతెలంగాణ-వెల్దుర్తి

మండలంలోని రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా సాగుకు యోగ్యం కానీ భూములను గుర్తించినట్లు తహసీల్దార్ కృష్ణ అన్నారు. అగ్రికల్చర్, రెవెన్యూ అధికారులు శుక్రవారం మండల పరిధి ఉప్పులింగాపూర్, దామరంచ, యశ్వంతరావుపేట్, ఏదులపల్లి, పెద్దాపూర్, గ్రామాల్లో అగ్రికల్చర్ రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు కలిసి సాగుకు ఉపయోగం లేని భూములను గుర్తించినట్లు తహశీల్దార్ రాజు తెలిపారు. మండలంలోని రైతులు సాగు చేసే భూములు ఉన్నవారు ఎలాంటి అపోహలకు గురికావద్దన్నారు. సాగు భూములకు రైతు భరోసా తప్పకుండా అందజేస్తుందని సూచించారు. మాసాయిపేట మండల పరిధి అచ్చంపేట హకీంపేట్ పరిధిలో సాగుకు ఉపయోగంలో లేని రాళ్లు, రప్పలు, వెంచర్లు ఉన్న భూములను గుర్తించినట్లు మాసాయిపేట తహసిల్దార్ జ్ఞానజ్యోతి ఆర్ఐ దన్ సింగ్ సర్వేర్ నరసింహులు తెలిపారు. వ్యవసాయం సాగు చేసుకునే రైతులు ఎలాంటి అపోహలకు గురి కావద్దని సూచించారు.

10వ వార్డులో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

- తొలగిన కాలనీవాసుల విద్యుత్ సమస్య



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు శ్రీరామ్ నగర్ కాలనీలో నూతనంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 10వ వార్డు శ్రీరామ్‌నగర్ కాలనీవాసులు చాలా రోజుల నుంచి విద్యుత్ సమస్య ఉండడంతో స్థానిక పదో వార్డు కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన విద్యుత్ అధికారులతో మాట్లాడి నూతనంగా 160కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. ఇందుకు కాలనీవాసులు కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణంకు భూమి పూజ



నవతెలంగాణ-చేగుంట

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంజూరైన రూ.15 లక్షల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, గ్రామ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

- జిల్లా కేంద్రంలో స్థానిక పోస్ట్ ఆఫీస్ దగ్గర పార్టీ జెండావిష్కరణ



నవతెలంగాణ-మెదక్ టౌన్

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహా సభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. మల్లేశం పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా జిల్లా కేంద్రంలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. మల్లేశం మాట్లాడుతూ జనవరి 25 నుంచి 28వ తేది వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్న పార్టీ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. మహాసభల సందర్భంగా జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కర ణ చేయ డం జరిగిందన్నారు. నాలుగు రోజుల పాటు జరిగే మహాసభలలో గత మూడు సంవ త్సరాల కాలంలో జరిగిన ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల పోరాటాలను సమీ క్షించి ఫలితాలను చర్చించి గత పోరాట అనుభవాలతో భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందిస్తారన్నారు. కార్మిక, కర్షక, ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం కర్తవ్యాలను చర్చించి రూపొందిస్తారన్నారు. జనవరి 25వ తేదీన జరిగే పార్టీ రాష్ట్ర నాలుగవ మహాసభ బహిరంగ సభకు జిల్లా నుంచి అత్యధికంగా కార్మికులు, కర్షకులు, ప్రజలు హాజరై మహాసభల బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభకు పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పార్టీ రాష్ట్ర నాయకులు ముఖ్యులు పాల్గొంటారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక చర్చలు జరుగుతా యన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, నాయకులు అనిల్, షౌకత్ అలీ, రెడ్డి రాజు పాల్గొన్నారు.

రైతుల ఎరువుల ధరలు పెంచి బానిసలను చేస్తారా

- ఈనెల 25 నుంచి 28 వరకు సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు జయప్రదం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు కే మల్లేశం



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఎరువుల ధరలను పెంచి రైతులను బానిసలు చేస్తారా అని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు కే.మల్లేశం మండిపడ్డారు. శుక్రవారం మండల పరిధిలోని శమ్నాపూర్ గ్రామంలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీ పేద వర్గాల కోసం పోరాటాలు చేస్తుందని, పార్టీ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి జిల్లాలోని గోకుల్ ఫంక్షన్ హాల్లో జనవరి 25 నుంచి 28 వరకు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ మహాసభలకు జిల్లా నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల పైన అనేక భారాలను మోపుతుందన్నారు. నిత్యా వసర సరుకులు ధరలు పెంచుతూ పెట్రోల్, డీజిల్ ధరలు రైతుల ఎరువుల ధరలు పెంచి ప్రజలను బానిసలుగా మార్చే కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోకుంటే ప్రజాక్షేత్రంలో పార్టీ ముందుండి హామీలు అమలు చేసే వరకు పోరాటం నిర్వహి స్తుందన్నారు. రాష్ట్రంలో అబద్ధాల పాలన జరుగుతుందని, సీపీఐ (ఎం) ప్రజల పక్షాన నిలబడి భవిష్యత్తులో పోరాటం చేస్తుందన్నారు. జిల్లాలోని ప్రజలు గ్రామాల నుంచి రాష్ట్ర మహాసభకు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసుల భీమేష్, కోరంకల నరేష్, చాకలి రాజయ్య, అరికెల మల్లేశం, వై.దుర్గ, అజయ్ కుమార్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలి

-తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ యూనియన్ జిల్లా నాయకులు మంత్రికి విజ్ఞప్తి

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ యూనియన్ సిద్దిపేట జిల్లా నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, కోమండ్ల విక్రంరెడ్డిలు మాట్లాడుతూ మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, అన్ని విషయాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని, సీఎం దృష్టికి తీకెళ్తామని తెలిపినట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి జిల్లా చార్మినార్ జోన్లో, మెదక్, సిద్దిపేటను రాజన్న సిరిసిల్ల జోన్‌లో కలపడం వల్ల ఉద్యోగులు ప్రమోషన్లలో, మిగతా విషయాల్లో నష్టపోయారన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సహాధ్యక్షుడు నిమ్మ సురేందర్ రెడ్డి, కోశాధికారి అశ్వక్ అహ్మద్, సిద్దిపేట యూనిట్ అధ్యక్షులు మఠం శశిధర్, కార్యదర్శి పోతుల సత్యనారాయణ, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు ఎస్ ఎం నాగేష్, కార్యదర్శి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

రేపు మల్లన్న సాగర్ జలాలు విడుదల

-ఎమ్మెల్యే కేపీఆర్ పర్యటనను విజయవంతం చేయండి.

నవతెలంగాణ-తొగుట



దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మండల పర్యటనను విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. శనివారం మధ్యాహ్నం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన మల్లన్న సాగర్ ప్రాజెక్టు నుంచి దుబ్బాక ప్రధాన కాలువకు నీటిని విడుదల చేయనున్నారని చెప్పారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్, విద్యార్థి, బూత్, సోషల్ మీడియా ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వ పథకాల సర్వేపై అదనపు కలెక్టర్ పరిశీలన



నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం జరుగుతున్న సర్వేను సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని జాలపల్లి, గ్రామంలో జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధుసూదన్, ఏవో అఫ్రోజ్ ఆర్ఐ రవీందర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షురాలు చొప్పరి వరలక్ష్మి సాగర్, ఏఈవోలు రాధిక, అనూష, తదితరులు పాల్గొన్నారు.

ఫౌండేషన్ కోర్స్‌కు ఉచిత కోచింగ్

నవతెలంగాణ-సిద్దిపేట

ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ, బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్స్‌కు ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 15 నుంచి టీజీ స్టడీ సర్కిల్‌లో నిర్వహిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ పి.కృష్ణదయసాగర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లా నిరుద్యోగ అభ్యర్థులు ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 9 వరకు బీసీ స్టడీ సర్కిల్ వెబ్సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థుల ఎంపిక విధానం ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని, అర్హులైన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుంచి 14 వరకు ఉంటుందని, ఎంపికైన అభ్యర్థులకు 75 శాతం అటెండెన్స్ ఉన్న అభ్యర్థులకు ప్రతినెల 1500 స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మరింత సమాచారం కొరకు 08457-224941, 9490243095 నెంబర్ సంప్రదించాలని సూచించారు.

ఆహార భద్రత కార్డుల సర్వే పరిశీలన

నవతెలంగాణ-సిద్దిపేట



మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ శుక్రవారం 20వ, 2వ వార్డుల్లో నూతన ఆహార భద్రత కార్డుల, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు రియాజుద్దీన్, నాయిని చంద్రం, సాకి ఆనంద్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-తొగుట

నేడు మంత్రి కొండా సురేఖ పర్యటన విజయ వంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అక్కం స్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి మధ్యాహ్నం దుబ్బాక ప్రధాన కాలువకు రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యా వరణ శాఖల మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి కొండా సురేఖ, కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి నీరు విడుదల చేయనున్నారని తెలిపారు. మండల ప్రజలు, రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అదిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, యెన్నం భూపాల్ రెడ్డి, పాగాల కొండల్ రెడ్డి, శ్రీనాకర్ రెడ్డి, పబ్బతి మల్లా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం నాగపురి గ్రామానికి చెందిన బొగ్గుల స్వామి అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికావడంతో ఆ వ్యక్తికి చికిత్స నిమిత్తం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో మంజూరైన రూ. 60 వేల సీఎం సహాయ నిధి చెక్కును శుక్రవారం మండల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర యాదగిరి, జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్, చేర్యాల మండల అధ్యక్ష కార్యదర్శులు తలారి కనకయ్య, పిల్లి రాజు, మద్దూరు మండల అధ్యక్షులు ఇర్రి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాటం శ్రీనివాస్ అందజేశారు.

ప్రమాదానికి కారణమైన నిందితులకు జరిమానా

నవతెలంగాణ-వర్గల్

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మరణానికి కారణమైన ఇద్దరి వ్యక్తులకు జరిమానా విధించినట్లు గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. నాచారం దేవస్థానంలో పనిచేస్తున్న మంగని నర్సయ్య తన విధులు ముగించుకొని ఇంటికి వెళ్ళే సమయంలో నాచారం గ్రామానికి చెందిన నవీన్ (19) తన వాహనాన్ని అజాగ్రత్తగా, అతివేగంగా నడుపుతూ నర్సయ్యను ఢీ కొట్టడంతో బలమైన గాయలై మృతిచెందాడు. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నవీన్, వాహన యజమాని రాజు పై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించి చార్జిషీట్ దాఖలాలు చేసి వారిని రిమాండ్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన తీర్పు ను శుక్రవారం గజ్వేల్ అడిషనల్ జేఎఫ్‌సీఎం మేజిస్ట్రేట్ ప్రియాంక ఇరువురి రూ.12వేల జరిమానను విధించారు. నింధితులకు శిక్షపడేలా పీపీ విజయ సుధ, కోర్టు కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, కోర్టు లైజనింగ్ శ్రీనివాస్ రెడ్డి లు కీలక పాత్ర వహించారని ఎస్సై కరుణాకర్ రెడ్డి అన్నారు.

రేబర్తిలో రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన

నవతెలంగాణ-మద్దూరు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డుల మంజూరు కొరకు దరఖాస్తుల వెరిఫికేషన్‌లో భాగంగా మండలంలోని రేబర్తి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి రేషన్ కార్డు దరఖాస్తుదారుల వివరాలు సేకరించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, పాకాల యాదమ్మ ప్రవీణ్, బొమ్మ గాని శివయ్య, బచ్చల శ్రీనివాస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి
- ముఖ్యఅతిథిగా పాల్గొనున్న పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బృందాకరత్, కామ్రేడ్ బివి రాఘవులు
- పలు మండలాల్లో మహాసభ జయప్రదానికి సూచికగా ఎండా ఆవిష్కారణ









నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

జనవరి 25-28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగు సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రాష్ట్ర మహాసభల జయప్రదానికై పార్టీ జెండా ఆవిష్కరణలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ ఆయన ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం పోరాడుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలు మొట్టమొదటిసారిగా సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయి. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి రాబోవు మూడేండ్ల కాలం పాటు రాజకీయ విధానాన్ని రూపొందిస్తామని తెలిపారు. వీటితోపాటు వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై లోతైన చర్చ జరిపి ఆ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేయడానికి భవిషత్ కార్యచరణను రూపొందించు కుంటామని తెలిపారు. ఈ మహాసభల ప్రారంభం రోజు 25వ తేదీన సంగారెడ్డి పట్టణంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నాం ఈ బహిరంగ సభకి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు కామ్రేడ్ బృందా కరత్, కామ్రేడ్ బీవీ రాఘవులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య , చేరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు వక్తులుగా పాల్గొంటారని తెలిపారు. కావున కార్మికులు, కర్షకులు, విద్యార్థి, యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల్ స్వామి, రాళ్ల బండి శశిధర్, సీపీఐ(ఎం) సిద్దిపేట అర్బన్ మండల కార్యదర్శి చొప్పరి రవికుమార్, జిల్లా కమిటీ సభ్యురాలు జాలిగాపు శిరీష, అర్బన్ మండల నాయకులు కొండం సంజీవ్ కుమార్, వంగ రవీందర్ రెడ్డి, తాడిశెట్టి ఆంజనేయులు, పాల్గొన్నారు.

మద్దూరు: ఈనెల 25న సంగారెడ్డిలో నిర్వహించే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని మద్దూరు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండి షఫీ మహమ్మద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సలాక్ పూర్ గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసే పార్టీ ఎర్రజెండా పార్టీ అని అన్నారు. సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభను ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దయ్యాల కనకయ్య, గూడా అంజిరెడ్డి, గూడ నరసింహులు, ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్, శ్రీకాంత్, భరత్, పాల్గొన్నారు.

మిరుదొడ్డి : సంగారెడ్డి పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపులో భాగంగా సీపీఐ(ఎం) పార్టీ రుద్రారం, మిరుదొడ్డి, అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు వెంకట్ ఎల్లం, మద్దెల అంజయ్యలు మాట్లాడుతూ సంగారెడ్డిలో నిర్వహించే రాష్ట్ర మహాసభకు కార్మికులు పెద్ద ఎత్తున హాజరై మహాసభను జయప్రదం చేయాలని కోరారు మండలంలోని కార్మికులు ఆటో, ఆశ, అంగన్వాడీ, గ్రామపంచాయతీతో పాటు పలు రంగాల కార్మికులు ప్రతి ఒక్కరు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ, హమాలీ ఆటో కార్మికుల పాల్గొన్నారు.

అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో: అక్బర్ పేట-భూంపల్లి మండల కేంద్రంలో జిల్లా కమిటీ పిలుపుమేరకు సీపీఐ(ఎం) పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎల్లం మాట్లాడుతు ఈనెల 25వ తేదీ నుంచి సంగారెడ్డిలో జరిగే నాలుగవ రాష్ట్ర మహాసభను కార్మికులు కర్షకులు, హాజరై మహాసభను జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ(ఎం) పార్టీ నిరంతరం కార్మికుల, ప్రజా సమస్యల పక్షాన పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు, హమాలీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేలో అధికారులకు అడుగడుగునా నిరసన సెగలు

నవతెలంగాణ-నంగునూరు





రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ సర్వేలో అధికారులకు అడుగడుగునా ప్రజల ద్వారా నిరసన సెగలు ఎదురువుతున్నాయి. ప్రజాపాలనలో రేషన్ కార్డు మంజూరు కోసమై అర్జీ పెట్టుకున్నప్పటికీ అందరి పేర్లు రాకుండా కొందరి పేర్లు మాత్రమే వెరిఫికేషన్ లీస్ట్‌లో రావడం జరిగిందని, అధికారుల తప్పుడు సర్వేతోనే లీస్ట్‌లో పేర్లు మిస్ కావడం జరిగిందని వెరిఫికేషన్ సర్వేలో ప్రజలు అధికారులను నిలదీశారు. నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన గ్రామస్థులు అధికారులు చేపడుతున్న వెరిఫికేషన్ సర్వే లీస్ట్‌లో తమ పేర్లు రాలేదని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు కోసం సుమారు 300 పై చిలుకు మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ వెరిఫికేషన్ లీస్ట్ లో 95 మంది పేర్లు మాత్రమే ఎలా వచ్చాయని గ్రామ పంచాయతీ కార్యదర్శి అనితను నిలదీశారు. గతంలో గ్రామానికి చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగి తమ కుటుంబానికి రేషన్ కార్డు వద్దు అని తనకు తానే అధికారులకు అప్పజెప్పినప్పటికీ అతని పేరు వెరిఫికేషన్ లీస్ట్‌లో ఎలా వచ్చిందని, అధికారులు నిర్లక్ష్యంగా గ్రామంలో సర్వే చేసి ప్రభుత్వానికి తప్పుడు నివేదిక ఇవ్వడంతోనే అర్హులకు ప్రభుత్వ పథకాలు అందకుండా పోతున్నాయని మండిపడ్డారు. వెరిఫికేషన్ సర్వేకు వచ్చిన అధికారులను ప్రశ్నిస్తే సరైన సమాధానం కూడా ఇవ్వకుండా దాటవేస్తూ తప్పించుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పాలమాకుల గ్రామ ప్రజలు తహశీల్దార్ కార్యాలయంలో, ఎంపీడీఓ కార్యాలయంలో అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శి అనితకు వినతి పత్రాలను అందజేశారు. ఈ వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో కూడా అందజేస్తామని వారు తెలిపారు. ఈ విషయమై తహశీల్దార్, పాలమాకుల గ్రామ స్పెషల్ ఆఫీసర్ జి.సరితను వివరణ కోరగా ప్రభుత్వం నుంచి వచ్చిన లీస్ట్ ప్రకారం వెరిఫికేషన్ చేస్తున్నామని, ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని స్థానిక ఎంపీడీఓ బాధ్యత ఉంటుందని నిర్లక్ష్యపు సమాధానం చెప్పారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-నంగునూరు



అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని బీజేపీ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు చౌడుచెర్ల వెంకట్రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నంగునూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నంగునూరు మండలంలో ఇటీవల విడుదల చేసినటువంటి కొత్త రేషన్ కార్డుల లిస్టులో చాలా మందికి అర్హులైనప్పటికీ వారికీ రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి స్పందన లేదని స్పష్టం చేశారు. కొందరు సెకండ్ లిస్ట్ వస్తుందంటూ సమధానం చెప్తున్నారని తెలిపారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ లాగా ఎగనామం పెట్టకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు వల్లపు రెడ్డి రజినీకర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు జె. రజినీకర్ రెడ్డి, పాల్గొన్నారు.

రైతు భరోసా సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

- అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

నవతెలంగాణ-నంగునూరు



రైతు భరోసా లబ్ధిదారుల సర్వేను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధికారులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని సిద్దన్నపేటలోని ఓ వెంచర్‌ను జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వెంచర్‌కు సంబంధించిన వివరాలను, సర్వే తీరును రెవెన్యూ ఇన్స్పెక్టర్ లింగం, పంచాయతీ కార్యదర్శి రవిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అర్హులైన కర్షకులు రైతు భరోసా పథకం ద్వారా లబ్ధి పొందేందుకు తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని, ఈ నెల 20 లోపు సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ జి.సరిత, ఏఓ గీత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సాగుకు యోగ్యం కాని భూముల పరిశీలన

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండలంలోని పీర్లపల్లి గ్రామంలో జరుగు తున్న సాగుకు యోగ్యం కాని భూముల సర్వేను జిల్లా పరిషత్ సీఈఓ శ్రీ రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా పథకం భూభారతి పోర్టల్‌లోని సాగుకు యోగ్యమైన భూములుకి మాత్రమే ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇండ్ల లేఅవుట్ లు, రోడ్లు, పరిశ్రమలు ఏర్పాటు చేసిన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు, రాళ్ళు రప్పలతో నిండి సాగుకు పనికి రాని భూములను వ్యవసాయ , రెవిన్యూ శాఖ సిబ్బంది గ్రామాల వారీగా గుర్తించి గ్రామ సభల ఆమోదం పొందిన తర్వాత అట్టి భూములకు రైతు భరోసా ఆపివేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కృష్ణమోహన్, ఎంపీడీఓ యాదగిరి, ఎంపీవో ఖాజ మొహియోద్దీన్, మండల వ్యవసాయ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, మండల సర్వేయర్ నవీన్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి సమత, రికార్డు అసిస్టెంట్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విమార్ట్‌లో లక్కీడ్రా ఏర్పాటు


నవతెలంగాణ-గజ్వేల్



సంక్రాంతి పండుగ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విమార్ట్‌లో లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి గుప్తా హాజరై లక్కీ డ్రా ద్వారా మూడు చిట్టీలను తీశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి బహుమతిగా కరుణాకర్ రెడ్డికి సాంసంగ్ ఫ్రిడ్జ్, రెండవ బహుమతిగా అయిల మాధవి వేణుకు మైక్రో ఓవెన్ రావడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రాంతంలో ప్రజలకు అందుబాటు ధరలో అన్ని రకాల వస్తువులు తక్కువ ధరకు అందిస్తూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న విమార్ట్ యజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విమార్ట్ భాగస్వామి, నాచారం అన్నదాన సత్రం అధ్యక్షులు కొమురవెల్లి శంకరయ్య, కళాధర్ వినియోగదారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విరుగ పూసిన మామిడి తోటలు

- మార్కెట్లో డిమాండ్ ఉన్న పండ్లకు భలే గిరాకీ



నవతెలంగాణ-గజ్వేల్



మామిడి తోట నిండా పూసిన పూత రైతుల్లో నిండుగా ఆశలు నింపుతుంది. హైబ్రిడ్ చెట్లు విరగబోసి ప్రయాణికు లకు ఆకట్టుకుతున్నాయని చెప్పాలి.గజ్వేల్, కోమటి బండ, ధర్మ రెడ్డిపల్లి, శ్రీగిరిపల్లి, గిరిపల్లి, వడ్డేపల్లి, నాచారం, వేలూరు, అనంతగిరిపల్లి తదితర ప్రాంతాల్లో మామిడి తోటల దృశ్యాలు కనువిందు చేస్తున్నాయి. జిల్లాలో4,678 రైతులు 14, 150 ఎకరాల మామిడి తోటలను సాగు చేశా రు. మామూలు చెట్లు ఊరిగా పోయడంతో వాటిని సాగు చేస్తున్న రైతులు ఈసారైనా లాభాలు వస్తాయని భావిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు అందిస్తున్నట్లు ఆర్టికల్చర్ అధికారు లు తెలిపారు. ఒక్కొక్క చెట్టుకు రెండు మూడు వందల కాయలు కాచే విధంగా హైబ్రిడ్ ఉన్నాయని రైతులు అంటున్నారు.

మార్కెట్లో వీటికి డిమాండ్.

ఈ మహాన్, బంగాన్ పల్లి, కేశవ్, మల్లికా తదితర రకాల మామిడిలకు మార్కెట్లో మంచి రేటు ఉంది. ప్రభుత్వం కూడా ఉన్నది నిర్వాహకులు అంటున్నారు. గత ప్రభుత్వంలో ఎకరాకు 60శాతం సబ్సిడీ ఇచ్చినట్లు చెబుతున్నారు. ఐదు సంవత్సరాలకు మామిడి తోట కాయలు కాస్తాయి. గతంలో ఎకరాకు 60 మామిడి మొక్కలు నాటితే ప్రస్తుతం 100 మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయించింది. సహజమైన మామిడి చెట్లకు సైతం మందులు వాడితే అదే స్థాయిలో కాస్తున్నాయని కౌలుదారులు అంటున్నారు.

మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది.

-రైతు నాగరాజు.



ప్రస్తుతం మార్కెట్లో రకరకాల మామిడి తోటలకు వివిధ రకాల ధరలు ఉన్నాయి. మామిడిలకు మంచి డిమండ్ మార్కెట్లో ఉంది. దాంతో మంచి లాభాలు వచ్చే అవకాశం ఉంది.

ప్రతి గ్రామంలో గ్రామసభను విజయవంతం చేయాలి

- జగదేవపూర్ మండలంలో జెడ్పీ సీఈఓ రమేష్

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండల కార్యాలయాన్ని జెడ్పీ సీఈఓ సి.రమేష్ శుక్రవారం సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ముఖ్యంగా 2022-23. 2023-2024 వార్షిక పరిపాలన నివేదికలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల కార్యాలయాంకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరము జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యాలయ సిబ్బందితో ఉపాది హామి పనుల అమలుపై సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామంలో నర్సరీల నిర్వహణ, జాబ్ కార్డ్స్ కూలీలకు పనుల కల్పన వేగవంతం చేయాలన్నారు. చేసిన పనులకుగాను కూలీకి పేమెంట్స్ చెల్లింపులో నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల అమలు కోసం ఈ నెల 21 నుండి 24 వరకు అయగ్రామాల్లోని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభ సమావేశాలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక పారద ర్శకంగా చేయాలన్నారు. అన్ని గ్రామాల్లో గ్రామ సభలు విజయవం తం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నా రు. కార్యక మంలో మండల అభివృద్ధి అధికారి బి యాదగి రి, ఎంపీవో ఖజమోహినుద్దీన్ సూపరింటెండెంట్ ఆంజనే యు లు కార్యాలయ సిబ్బంది, ఏపీఓ, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

బాలసదనమును సందర్శించిన స్వాతి రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట



తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికారసంస్థ, సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికారసంస్థ చైర్ పర్సన్ సాయి రమాదేవి అదేశాల మేరకు బాలసదనమును సందర్శించినట్లు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతి రెడ్డి తెలిపారు. మొదట పిల్లలతో మాట్లాడి వారి భాగోగులు తెలుసుకోన్నారు. పిల్లలకు చట్టాల గురుంచి, చదువు విలువ, బాల్య వివాహాల గురుంచి తెలిపారు. తరగతి గదులని, పరిసారాలను, ఫస్ట్ ఎయిడ్ కిట్ (మెడికల్ కిట్)ను పరిశీలించారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. భోజన నాణ్యత, వంటగది పరిసారాలు, నిల్వ ఉన్న ఆహార పదార్థాలని పరిశీలించారు. బాత్ రూమ్స్, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఒక అబ్బాయి, ఒక అమ్మాయి ఎన్సాన్ పల్లి రోడ్‌లో బిక్షాటన చేస్తుండగా చూసిన ఆపరేషన్ స్మైల్ టీం మెంబెర్స్ వారిని బాల సదనంకి తరలించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ విచారించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది వారు తెలిపారు. ఈ కార్యక్రమమంలో లేబర్ ఆఫీసర్ వికార్ బాబా, బాలసదనం సూపరింటెండెంట్ మమత, బి. రాజు, న్యాయసేవ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో
- మహాసభలకు సూచకంగా పార్టీ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-చేర్యాల

సంగారెడ్డిలో ఈనెల 25 నుంచి 28 వరకు జరగనున్న సీపీఐ(ఎం) నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, 25న జరిగే భారీ బహిరంగ సభకు పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, బీడీ కార్మికులు, అసంఘటిత రంగా, సంగటిత రంగ కార్మికులు, కనీస వేతనాలకు నోచుకోని కాంట్రాక్టు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మహాసభల జయప్రదానికి సూచకంగా మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో శుక్రవారం పార్టీ జెండాను ఆయన ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో అన్ని రంగాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎన్నికల్లో అనేక వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రాబోయే రోజుల్లో పోరాటాలు ఉధృత పరిచేందుకు భవిష్యత్తు పోరాటాల రూపకల్పన కోసం ఈ మహాసభలు దోహదపడతాయని తెలిపారు. ఈ మహాసభల జయప్రదానికి అందరూ సహకరించి రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల కష్టాలను దూరం చేసే విధంగా మతోన్మాద బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా కార్పోరేటు విధానానికి వ్యతిరేకంగా ప్రభుత్వ సెక్టార్ను ప్రోత్సహించేలా రాబోయే రోజుల్లో ప్రజా పోరాటాల ద్వారా సమసమాజ స్థాపనకై ఎర్రజెండా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రేపాక కుమార్, శాఖ కార్యదర్శి గుండ్ర రవీందర్, పార్టీ సభ్యులు కొంగరి కృష్ణమూర్తి, చింతకింది దానియల్, కర్రె సత్తయ్య, తరిగొప్పుల సహదేవులు, యాడారం బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఎస్ఎస్ చీఫ్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

-మోహన్ భగవత్ చిత్రపటాన్ని దగ్ధం చేసిన బీఎస్పీ నాయకులు



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

దేశ స్వాతంత్రం కొరకు పోరాటం చేసిన నాయకులను, అప్పుడు పోరాటం చేసిన ప్రజలను కించపరిచే విధంగా మాట్లాడిన ఆర్ఎస్ఎస్ చీఫ్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం హుస్నాబాద్‌లో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో అయన దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ మన దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని, సంవత్సరం 1947 కు సంబంధించి అది నిజమైన స్వాతంత్ర్యం కాదని, అప్పుడు స్వతంత్రం కొరకు పోరాటం చేసిన నాయకులను ప్రజలను జాతీయ జెండాను కించపరిచే విధంగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, జిల్లా ఇన్చార్జ్ దేగల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగందుల శంకర్, నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రాజు, మారపల్లె సుధాకర్, మొగిలి పాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు

-మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ పట్టణంలో అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం మనందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఈనెల 21 నుండి 24 వరకు వార్డుల్లో జరిగే వార్డు సమావేశాలలో కౌన్సిలర్లు ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డ్ ఆఫీసర్లు ప్రజలందరిని భాగ్యస్వామ్యం చేయాలని సూచించారు. సభల్లో కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేద ప్రజలందరికీ మంజూరు చేయుట కృషి చేయాలని తెలిపారు. వార్డు సభల్లో సమిష్టిగా అందరూ పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోకమిషనర్ మల్లికార్జున్ గౌడ్, వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి , కౌన్సిలర్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు వార్డు ఆఫీసర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు న్యాయం జరిగేలా సర్వే

-రెండో రోజు కొనసాగిన సర్వే



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా సర్వేను నిర్వహిస్తున్నామని ఏడీఏ పద్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమర్థం పెట్టుబడి సాయం కొరకు ఏర్పాటు చేసిన రైతు భరోసా పథకంపై శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలోతో పాటు మరో రెండు గ్రామాల్లో రెండో రోజు సర్వేను చేపట్టారు. గ్రామంలో పర్యటించి రేషన్ కార్డు లబ్ధిదారులను విషయాలు అడిగి తెలుసుకుని, నిరుపయోగం ఉన్న భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు ఆమె తెలిపారు. సర్వేలో తహసీల్దార్ సలీమ్, రెవెన్యూ అధికారి బాలయ్య, ఆర్ఐ సంజీవ్, పంచాయతీ కార్యదర్శి గీత స్థానిక నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కౌన్సిల్ సభ్యుడిని సన్మానించిన ఎంపీ



నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులుగా నియమితులైన చెప్యాల వెంకటరెడ్డిని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు శాలువాతో సత్కరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని అందరిని కలుపుకొని కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ కార్యక్రమాలు చేపట్టాలని, స్థానిక సంస్థల్లో కష్టపడి పనిచేసి బీజేపీకి అధిక సీట్లు వచ్చేలా కృషి చేయాలని ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు , బీజేపీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-కొమురవెల్లి

మృతి చెందిన కుటుంబాలకు బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి ఆర్థిక సాయమందించారు. శుక్రవారం మండలంలోని ఐనాపూర్ గ్రామనికి చెందిన రుద్రారపు యాదమ్మ, రసులాబాధ్ గ్రామనికి చెందిన బోధువుల సోమమ్మ,లు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న రాజేందర్ రెడ్డి వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఐనాపూర్ మాజీ ఎంపీటీసీ మెరుగు కృష్ణ, రసులాబాద్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బూరుగుస్వామి గౌడ్, శీను, రాజు, ప్రభాకర్, సత్తయ్య శ్రీనివాస్, అశోక్, ఐలేని ఎల్లయ్య ,కనకయ్య ఉన్నారు.

బడి బయట పిల్లలు బడిలోనే ఉండాలి



నవతెలంగాణ-దౌల్తాబాద్

బడి బయట పిల్లలు బడిలోనే ఉండాలని సీఆర్పీ రాజు అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో బడి బయట పిల్లల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వేలో 6 నుంచి 14 ఏండ్లు , 15 నుంచి 18 ఏండ్ల వయస్సు గల బడి బయట బాల బాలికలను గుర్తించడానికి ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. సర్వే యొక్క ముఖ్య ఉద్దేశం విద్యను అభ్యసించాల్సిన వయస్సుగల బాలబాలికలందరూ బడిలోనే ఉండాలి తప్ప ఇంటి పనులలో, పొలం పనులలో కానీ దుకాణాలలో వెట్టి చాకిరికి గురికావద్దన్నారు. వెట్టి చాకిరి పనుల్లో బాల బాలికలను చేర్పిస్తైతే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీమాన్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ యశోద తదితరులు పాల్గొన్నారు.

నాగమణి కుటుంబానికి సాయం



నవతెలంగాణ-గజ్వేల్

శుక్రవారం నవతెలంగాణ దినపత్రికలో వచ్చిన ఇద్దరినీ ఆకలి చంపేసింది. అనే వార్త అందర్నీ కదిలించింది. స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా డాక్టర్ ఆనంద్ కుమార్తె శ్రీజా నందు పేరు మీద వారి కుటుంబాన్ని ఆదుకుంటామని ఒక క్వింటల్ బియ్యం సాయం అందించారు. డెంగ్యూతో బాధపడుతున్న తన కూతురు బాగుండాలని ఈ సహాయం చేస్తున్నట్టు ఆయన చెప్పారు. అంతేకాకుండా వైద్య సిబ్బంది వాసుదేవ్, ఆశ వర్కర్ కమల, హనుమాన్ దాస్, పులి బాలచంద్రం, నరసింహులు తదితరులు ఆర్థిక సాయాన్ని అందించారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని అయా గ్రామాల్లో బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్థానిక బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి శుక్రవారం పరామర్శించారు. బేగంపేట గ్రామంలో కొర్వి విష్ణు, మామిడి లక్ష్మన్, కల్లేపల్లిలో మామిండ్ల తిరుపతిని పరామర్శించి ఆరోగ్య వివరాలడిగి తెలుసుకున్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ..

గుండారంలో పరకాల లక్ష్మి నర్సయ్య గైని వజ్రవ్వ ఇటీవల ఆరోగ్యకారాణాలతో మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రసమయి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

సాక్షర భారత్‌ను పున: ప్రారంభించాలి

-ఎమ్మెల్యేకు వినతిపత్రమందజేసిన మండల కో ఆర్డినేటర్ ఉదయ్



నవతెలంగాణ-బెజ్జంకి

సాక్షర భారత్ కార్యక్రమాన్ని ప్రభుత్వం పున్న ప్రారంభించాలని మండల కేంద్రంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు శుక్రవారం మండల కో ఆర్డినేటర్ దొగ్గల ఉదయ్ కుమార్ వినతిపత్రమందజేశారు. సానుకూలంగా స్పందించి న ఎమ్మెల్యే కవ్వంపల్లి సీఎం దృష్టికి తీసుకు వేళ్తానని హామీనిచ్చారు.

తిమ్మాయిపల్లి గ్రామంలో దరఖాస్తుల వెరిఫికేషన్



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం తిమ్మాయి పల్లి, మధిర గ్రామం బాషాగూడెం గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ పలు స్కీములకు సంబంధించి శుక్రవారం రోజు ఇంచార్జి ఎంపీవో సత్యనారాయణ టీం ఆధ్వర్యంలో గ్రామంలోని లిస్టులో ఉన్న అర్హుల అందరి కుటుంబాల దగ్గరికి వెళ్లి దరఖాస్తులు వెరిఫికేషన్ చేసి వివరాలు సేకరించారు. ఈ క్రమంలో గ్రామంలో రేషన్ కార్డుకి అర్హులైన లిస్టులో పేరు లేదని అధికారులను నిలదీయడం జరిగింది. దీనికి ఎంపీఓ సత్యనారాయణ సెకండ్ లిస్టులో వస్తాయని అర్హులైన వారందరు మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి గౌసొద్దీన్, ఏఈఓ ప్రేమ్ కుమార్, పలువురు అధికారులు శోభ, ప్రవళిక, మహిపాల్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి









నవతెలంగాణ-కొమురవెల్లి

సీపీఐ(ఎం) పార్టీ ఎర్రజెండా ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా పోరాటాలతోనే పేదల సమస్యలు పరిష్కారమవుతాయని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మహాసభల జయప్రదానికి శుభ సూచికగా మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరణలు జరిపారు. అనంతరం మండల కేంద్రంలోని జండా ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని, 25న జరిగే భారీ బహిరంగ సభకు పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, సంఘటిత, అసంఘటితరంగా కార్మికులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కార్మికులు ,రైతులు, మహిళలు, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని రైతులకు ఇంతవరకు రైతు భరోసా ఇవ్వలేదని ,రెండు లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదని ,మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఇవ్వలేదని, వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై రాబోయే రోజుల్లో ప్రజా పోరాటాల ద్వారా సమసమాజ స్థాపనకై ఎర్రజెండా పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు అత్తిని శారద, దాసరి ప్రశాంత్, మండల నాయకులు భిక్కిల్లి బాలకిషన్, తాడూరి మల్లేశం, దాసరి చక్రపాణి, తడకపెల్లి శ్రీనివాస్, అరుట్ల రవీందర్, దాసరి బాలస్వామి, తాడూరి పరమేశ్వర్, పాల్గొన్నారు.

చేర్యాల: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 25 నుంచి 28 వరకు జరగనున్న సీపీఐ(ఎం) నాల్గవ రాష్ట్ర మహాసభల జయప్రదానికి సూచకంగా శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయం ఆవరణలో పార్టీ పట్టణ మాజీ కార్యదర్శి పోలోజు శ్రీహరి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ ఎన్నికల్లో అనేక వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రాబోయే రోజుల్లో పోరాటాలను ఉధృత పరిచేందుకు భవిష్యత్తు పోరాటాల రూపకల్పన కోసం ఈ మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పకాయల శోభ, రాళ్లబండి భాస్కర్, ఎర్రబోసు అశోక్, మేర్గోజు సత్యనారాయణ, ఆముదాల నర్సిరెడ్డి, మేర్గోజు రామచంద్రం, బామండ్లపల్లి రమ, కాటం రాములు, లావణ్య, కే. కనకమ్మ, తోడంగల రామచంద్రం, మంచాల నారాయణ,మేర్గోజు మహేష్, పాల్గొన్నారు.

గజ్వేల్: సంగారెడ్డి పట్టణంలో ఈనెల 25 నుంచి 28 వరకు సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని గజ్వెల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సందిటి రంగారెడ్డి మాట్లాడుతూ జనవరి 25 న ప్రజా ప్రదర్శన బహిరంగ సభ సంగారెడ్డిలో ఉంటుందని పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు రైతులు కార్మికులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, బీవీ రాఘవులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేసిన ప్రజా ఉద్యమాలు సాధించిన విజయాలపై మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు విడనాడాలని సీపీఐ(ఎం) అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. దేశంలో పెట్టుబడిదారీ విధానం మతోన్మాదం నశించాలని పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బండ్ల స్వామి. గజ్వేల్ పట్టణ కార్యదర్శి వెంకట చారి, నాయకులు మాసన్ పల్లి కనకయ్య, ఎర్రోళ్ల మల్లేశం, కోనేరు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నార

బెజ్జంకి: 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం)రాష్ట్ర మహాసభలను విజవంతం చేయాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో సీపీఐ(ఎం)పార్టీ జెండాను శ్రీనివాస్ ఆవిష్కరించారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాల హక్కులపై పోరాడే పార్టీ సీపీఐ(ఎం) పార్టీయేనని శ్రీనివాస్ అన్నారు. మహాసభలకు ముఖ్యఅతిథులుగా సీపీఐ(ఎం)పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్, కేరళ సీఎం పినరయి విజయన్, బీవీ రాఘవులు, తమ్మినేని వీరబద్రం తదితరులు హాజరువు తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎల్లయ్య, లింగం, సత్తయ్య, తిరుపతి పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా మిస్ కాకుండా జిల్లా అధికారులు, సూపర్వైజరి ఆదికారులూ క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు సర్వే వివరాలను తెలుసుకుంటూ, అసలైన లబ్ధిదారులకే ప్రభుత్వ పథకాలు అందేలా అధికార యంత్రాంగం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. శుక్రవారం నారాయణ రావు పేట మండలం గుర్రాలగొంది గ్రామాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పై జరుగున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఫీల్డ్ లో జరుగుతున్న సర్వే వివరాలను ఫీల్డ్ లో సిబ్బందికి ఎదురవుతున్న సమస్యలను గూర్చి ఆరా తీశారు. అనంతరం సర్వేను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ఫీల్డ్ వెరిఫికేషన్, డ్రాఫ్ట్ వివరాలను తయారు చేసుకునే ప్రక్రియ ఈ నెల 16 నుండి 20వరకు పూర్తి చేస్తామని, 21నుండి 24వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు, మున్సిపాలిటీలో వార్డు సభలు ఏర్పాటు చేసి, ఈ ఫీల్డ్ వెరిఫికేషన్ డ్రాఫ్ట్ లిస్ట్ గూర్చి అందరి సమక్షంలో క్షుప్తంగా చర్చించిన తర్వాత, పథకాలకు అసలైన లబ్ధిదారులు ఎవరెవరు వారి అర్హతలు ఎంటి అనే విషయాలను గూర్చి ఒక నివేదిక తయారుచేసి, రాష్ట్ర స్థాయికి బదిలి చేస్తామని తెలిపారు. అలాగే ఈనెల 21నుండి 25వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ లో చేసిన డేటా మొత్తం కంప్యూటరీకరణ కూడా చేయడం జరుగుతుంది. 26తేదిన అందరి సమక్షంలో లబ్ధిదారులకు పత్రాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ సదానందం, ఎంపిడిఓ శ్రీరాములు, ప్రత్యేక అధికారులు సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు





నవతెలంగాణ-మర్కుక్

యువతి యువకులు గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని మర్కుక్ ఎస్ఐ దామోదర్ సూచించారు. మండల పరిధిలోని కర్కపట్ల గ్రామంలో శుక్రవారం జాతి రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని ఈ ప్రమాదం భారిన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల పై అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారులు నిబంధనలను పాటించాలని సూచించా రు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని తెలిపారు. వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ యువకులు ,గ్రామస్థులు ఉన్నారు.

తొగుట: మైనర్లు వాహనాలు నడుపుతే జైలు శిక్ష తప్పదని తొగుట ఎస్ఐ రవికాంత్ రావు అన్నారు. శుక్రవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సిబ్బందితో కలిసి తొగుట మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు, వాహన దారులకు ట్రాఫి క్, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచిం చారు. మద్యం సేవించి వాహనా లు నడపవద్దని కోరారు. మైనర్లు బైక్ ఇచ్చి నడిపితే తండ్రులకు జైలు శిక్షతో పాటు లైసెన్స్ రద్దు అవుతుందని తెలిపారు. పరిమితికి మించి ఆటోలో ప్యాసింజర్ ఎక్కించుకోవద్దని అన్నారు. వాహనాల కు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరె న్స్ కలిగి ఉండాలని అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.

సిద్ధిపేట: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తన సిబ్బందితో కలిసి రాజీవ్ రహదారి రంగీలా దాబా చౌరస్తా వద్ద వాహనదారులకు, యువకులకు, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. రోడ్డు దాటేటప్పుడు ఇరువైపులా చూసుకుని రోడ్డు దాటాలని సూచించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.



మంత్రి కొండా సురేఖ పర్యటనను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాడానికి జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ రావడం జరుగుతుందని దౌల్తాబాద్ కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాములు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ హౌస్, తెలంగాణ మోడల్ స్కూల్లో బాలికల వసతి కోసం రూ.కోటి 50 లక్షలతో నిర్మించిన భవనాన్ని ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం పూర్తిగా కాంగ్రెస్ దుబ్బాక నియోజవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకోసం మండల కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు లాలు, కర్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా మోడల్ హౌస్ నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల. పవన్ కుమార్ తెలిపారు.ఈ భూమి పూజ రాష్ట్రమంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా చేయనున్నట్లు తెలిపారు. శనివారం నిర్వహించే ఈ కార్యక్రమానికి సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ముఖ్య నాయకులు హాజరవుతా రని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు యువజన కాంగ్రెస్ ఎన్ఎస్ యు ఐ నాయకు లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మంచి పనులే.. ప్రజల్లో శాశ్వతంగా నిలుస్తాయి

- ఆలయ పాలక వర్గ ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి
- అయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ
- మహిళ శక్తి క్యాంటిన్ ప్రారంభం



నవతెలంగాణ-బెజ్జంకి

నిజాయితీతో చేసిన అభివృద్ధి పనులు ప్రజల్లో శాశ్వతంగా నిలుస్తాయని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సత్ప్రవర్తనతో పని చేయాలని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి నూతన ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఈఓ విశ్వనాథ్ శర్మ అధ్వర్యంలో ఆలయ చైర్మెన్‌గా జెల్ల ప్రభాకర్, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకారోత్సవ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించామని చెప్పి విస్మరించిదన్నారు. ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు అంతకరణన శుద్ధితో పని చేయాలని సూచించారు.మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య నూతన ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ, ఆలయ సూపర్ వైజర్ జయలక్ష్మి, పూజారి మధుసూదన చారి, మండల కాంగ్రెస్ నాయకులు రత్నాకర్ రెడ్డి ,దామోదర్, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు,అనుబంధ కమిటీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

మండల పరిధిలోని చీలాపూర్ పల్లి,చీలాపూర్, గుండారం గ్రామాల్లో సీసీ రోడ్లు, బెజ్జంకి, పోతారం గ్రామాల్లో నూతన అంగన్వాడీ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అయా గ్రామాల లబ్దిదారులకు, బాధితులకు కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన నూతన మహిళ శక్తి క్యాంటిన్ ఎమ్మెల్యే ప్రారంభించారు. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

-ఎమ్మెల్యేకు వినతిపత్రమందజేసిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గుండారం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని శుక్రవా రం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు గ్రామ కాంగ్రెస్ శ్రేణులు వినతిప త్ర మంద జే శా రు. నాయకులు చెట్టి రాజు, పుల్ల పోచయ్య, మాజీ సర్పంచ్ కొనే నరసయ్య, కవి గాయకుడు బుర్ర సతీష్, ఎలుకంటి శ్రీనివాస్ రెడ్డి, సూరం తిరుపతి, కంది శంకర్, సంపత్ గౌడ్, వర్ని గౌడ్, బుర్ర సుమన్, వాసంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పడిగల గోపాల్ రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

మా గ్రామ సమస్యలను పరిష్కరించండి

మా గుండారం గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కారించేల చోరవ చూపి అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు బీజేపీ గ్రామ నాయకుడు సాన వేణు వినతిపత్ర మందజేశారు. బూత్ అధ్యక్షులు ఎలుక శ్రీశైలం, కంది రాజు, గుంటి రాజమాల్లు తదితరులున్నారు.

ప్రభుత్వ పథకాలు నిజమైన అర్హులకు దక్కాలి

- మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్



నవతెలంగాణ-రాయపోల్

ప్రభుత్వం అందించే సంక్షేమ అభివృద్ధి పథకాలు నిజమైన అర్హులకే దక్కాలని ఉద్దేశంతో సర్వే నిర్వహించడం జరుగుతుందని రాయపోల్ మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్ అన్నారు. శుక్రవారం రాయపోల్, అంకిరెడ్డిపల్లి, సయ్యద్ నగర్ వివిధ గ్రామాలకు వ్యవసాయ యోగ్యత లేని భూములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ అభివృద్ధి పథకాలు నిజమైన అర్హులకు అందించేందుకు గ్రామాల్లో సర్వే, గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ రైతు ఆత్మీయ భరోసా పథకం వ్యవసాయ యోగ్యత భూములకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల సర్వే చేపించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు లేని ఇల్లు నిర్మించుకోవడానికి కాలు స్థలం ఉన్న లబ్ధిదారులకు మొదటి విడతలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దివ్య, వ్యవసాయ అధికారి నరేష్, ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీ.భాస్కర్
- దుబ్బాకలో సీపీఐ(ఎం) జెండా ఆవిష్కరణ



నవతెలంగాణ-దుబ్బాక

ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించ తలపెట్టిన సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీ.భాస్కర్ కోరారు. శుక్రవారం దుబ్బాకలోని సీపీఐ(ఎం) కార్యాల యం ముందర పార్టీ జెండావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కార్మికులు, కర్షకులు, మహిళలు, ఉద్యోగులు, నిరుద్యోగులు అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడానికి ఈ మహాసభలు దోహదపడతాయని స్పష్టం చేశారు. ఈ మహాసభల బహిరంగ సభ జనవరి 25న జరుగుతుందని, ఈ బహిరంగ సభకు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బృందాకరత్, బీవీ రాఘవులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలతో పరిపాలిస్తుందని విమర్శించారు. ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులను సైతం హరిస్తూ కార్మికు లను, రైతులను మోసం చేస్తుందని మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్పొరేట్ పరిశ్రమ అధిపతులకు మేలు చేసే విధంగా కుట్రలు చేస్తుందని విమర్శించారు. ప్రజలపై నిరంతరం నిత్యవసర వస్తువుల సరుకులతో పాటు అనేక వస్తువులపై జీ ఎస్ టీ రూపంలో టాక్స్‌లు వసూలు చేస్తూ బడా కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేస్తూ దేశాన్ని లూటీ చేస్తుందని విమర్శించారు. ఈ నేపథ్యంలో మహాసభలు జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నార తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎం దుబ్బాక మండల కార్యదర్శి నవీన,దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్, సాజిద్, లక్ష్మినరసయ్య, బత్తుల రాజు, మెరుగు రాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై మండి పడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు



నవతెలంగాణ-నార్సింగి

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తీరు మార్చుకోవాలని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే నర్సంపల్లి నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వల్లూరులో సీసీ రోడ్ల నిర్మాణానికి సైతం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే శంకుస్థాపనకు వ్యతిరేకంగా కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, మెదక్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు గోవర్ధన్, తెలంగాణ జన సమితి జిల్లా నాయకుడు బాలరాజు గౌడ్, పార్టీ మండల నాయకుడు అంచనూరి రాజేష్‌లు మాట్లాడారు. ప్రస్తుత దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గత సంవత్సరం మెదక్ ఎంపీ గా ఉన్న కాలంలో జనవరి 23, 2024 లోనే నర్సంపల్లి గ్రామ పంచాయితీ భవనానికి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. గతంలో ప్రారంభోత్సవం చేసిన భవనాన్ని మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి పునః ప్రారంభించడమేంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ రుక్మొద్దీన్, మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు రాజేశ్వర్ గౌడ్, ఏంఎస్ఎస్ఓ నాయకుడు చందూ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నార్సింగి

మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. మండల పరిధి గ్రామమైన నర్సంపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్న తాండా, వల్లూరులో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా అధికారుల తీరుపై మండిపడ్డారు. జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు ఏ ఒక్కరు కూడా ఫోన్లో అందుబాటులో ఉండడం లేదని పేర్కొన్నారు. అభివృద్ధి కోసం పాటు పడాల్సిన అధికారులు తమ తీరును మార్చుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లెలు పూర్తిగా ఆగమై పోయాయని, లంబాడి తండాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిందం సబిత రవీందర్, మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుజాత శంకర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మైలారం బాబు, పార్టీ పెద్ద తాండా అధ్యక్షులు బాషా నాయక్, వల్లూరు గ్రామ అధ్యక్షులు అబ్దుల్ వహీద్, మాజీ సర్పంచ్ చత్రియ నాయక్, నాయకులు గొండా స్వామి యాదవ్, భూపతి రాజు, ఫరీద్, ఓం ప్రకాష్ యాదవ్ పాల్గొన్నారు.

సైబర్ నేరగాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్ : సైబర్ నేరగాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హవేలీ ఘనపూర్ ఎస్సై సత్యనారాయణ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో సైబర్ నేరాలు, షీ టీం పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులు కనిపిస్తే తమకు 100 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని, సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను ఎవరు నమ్మవద్దన్నారు. గ్రామాలలో విద్యార్థులు చదువుకుంటున్నామని వెళ్లి ఇతర ప్రాంతాలకు వెళుతున్నారని తల్లిదండ్రులు పిల్లల కదలికలను గమనించాలని సూచించారు. ఏఎస్ఐ సమీ ఉద్దీన్, ఎస్బి కానిస్టేబుల్ స్వామి, హెడ్ కానిస్టేబుల్ మల్లేశం, షీ సిబ్బంది విజయ్, ప్రజలు, పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ఎస్ఐ



నవతెలంగాణ-నార్సింగి : జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో రోడ్డు భద్రత వారోత్సవాలను స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహి ఉద్దీన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించి, విలువైన ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. వల్లూరు లోని జాతీయ రహదారి 44 మలుపు వద్ద ప్రమాదాలు ఎక్కువ గా జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని సూచిం చారు. లైసెన్స్ లేకుండా నడపడం, మద్యం సేవించి వాహ నాలు నడపడం నేరమని కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. మైనర్ పిల్లలు వాహనాలు నడపితే, వారి సంబంధికులపై కేసులు నమోదు చేస్తామని, హెల్మెట్ ఖచ్చితం గా ధరించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని లేక పోతే ప్రాణ నష్టం, ఆస్తి నష్టం తప్పదన్నారు. ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, స్టేషన్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

20వ తేదిన ఏజెంట్ యాక్టివేషన్ డే



నవతెలంగాణ-చేగుంట

సికింద్రాబాద్ డివిజన్లో ఉన్న 23 బ్రాంచ్ ల పరిధిలో ప్రతి ఒక్క ఏజెంట్‌ని యాక్టివేట్ చేయాలనే దృఢ సంకల్పం తో జనవరి 20వ తేదిన ఏజెంట్ యాక్టివేషన్ డేను నిర్వహిస్తున్నట్లు సికింద్రా బాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.ఎస్. రఘు తెలిపారు. చేగుంట మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. ఇన్సూరెన్స్ కార్పో రేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క ఏజెంట్ మోటివేట్ అయి వాళ్ళ ఏజెన్సీ కోడ్ మీద జనవరి 20 తేదీ నాడు కనీసం ఒక్క పాలసీ అయినా చేసి సంస్థ అంచనాలను అందుకోవాలన్నారు. అందరూ ఏజెంట్లు దీంట్లో పాల్గొని వాళ్ళ ఏజెన్సీని ఆక్టివేట్ చేసుకుంటూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సబ్ ట్రెజరర్, డివిజనల్ బేస్ యూనిట్ అధ్యక్షులు కామ్రేడ్ ఎం. డి. జావేద్, కామ్రేడ్ కె. నవీన్ బాబు, కామ్రేడ్. షకీల్, పాల్గొన్నారు.

20 నుంచి 25 వరకు ప్రీ ఫైనల్

ప్రతి విద్యార్థి పరీక్షలకు హాజరవ్వాలి
కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు



నవతెలంగాణ-వెల్దుర్తి

ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రీ ఫైనల్ ఈ నెల 20 నుంచి 25 వరకు నిర్వహించడం జరుగుతుందని రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. ప్రీ ఫైనల్ పరీక్షలకు కళాశాలలో చదువుతున్న ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫీజు చెల్లించిన ప్రతి విద్యార్థి హాజరుకావాలని తెలియజేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని మంచి మార్కులు సాధించి ఇటు కళాశాలకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

జక్కన్నపేట్‌లో హోరాహోరీగా క్రికెట్ టోర్నీ

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేలీ ఘనపూర్ మండలం జక్కన్నపేట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నీ శుక్రవారం నిర్వహించారు. ఈ టోర్నీలో మొత్తం 6 జట్లతో ఫైనల్ మ్యాచ్ నిర్వహించగా ప్యాట్ల అనిల్ గౌడ్ టీం మామిళ్ళ విజయ్ టీంపై గెలుపొందింది. అనంతరం విజేత ప్యాట్ల అనిల్ గౌడ్ జట్టుకు ట్రోఫీని అందజేశారు. మ్యాన్ అఫ్ ది మ్యాచ్‌గా చామంతుల మల్లేశం ఎంపికయ్యారు. కోరబోయిన దినేష్ జ్ఞాపకార్థం తండ్రి భూమయ్య గెలుపొందిన జట్లకు ట్రోఫీలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్‌లు ఎనగండ్ల యాదగౌడ్, తిమ్మాయపల్లి శ్రీనివాస్ గౌడ్, యువకులు కొరబోయిన భూమయ్య, శంకర్ గౌడ్, గంట ఏసు, సిద్దు గౌడ్, నర్సింలు గౌడ్ తదితరులున్నారు.



రైతు భరోసాపై ముమ్మర సర్వే

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని ఖలీల్‌పూర్, కల్‌బేమల్, హద్నూర్, చాల్కి, మిర్జాపూర్ (ఎన్), డప్పూర్ తదితర గ్రామాల్లో సాగుకు యోగ్యం కానీ భూముల గుర్తింపు సర్వేను రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారుల బృందం శుక్రవారం ముమ్మరంగా చేపట్టారు. ఆయా గ్రామాల్లో వ్యవసాయ అధికారి అవినాష్ వర్మ.. ఏఈఓ వద్దకు వెళ్లి పరిశీలిం చారు. అన్ని గ్రామాల్లో 20వ తేదీ వరకు రైతు భరోసా పథకం అమలు కోసం సాగు భూముల సర్వే జరుగుతుందని.. 21నుంచి 24 తేదీ వరకు గ్రామాల్లో గ్రామసభల చేపడతామని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఏఈవోలు సర్వే అధికారులు సాయికిరణ్ రెడ్డి, సన్నిత్ రెడ్డి, నాగేష్, సాయిలు, సాయికుమార్ తదితరులున్నారు.

